ఉత్తరాంధ్ర

నేటి దినపత్రిక

# సూర్య



శుక్రవారం 21-2-2025 పేజీలు 12

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం




## దివంగత పాలవలస రాజశేఖరం కుటుంబ సభ్యులకు

# వైఎస్ జగన్ పరామర్శ

### రాజశేఖరం చిత్రపటానికి ఘన నివాళి



2 లో


## వైఎస్సార్సీపీ పార్టీకి బిగ్‌షాక్

### పలువురు కౌన్సిలర్లు టీడీపీలో చేరిక



**పార్వతీపురం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్**

పార్వతిపురం పురపాలక సంఘంలో వైఎస్సార్సీపీ పార్టీకి బిగ్ షాక్ తగిలింది కొంతమంది కౌన్సిలర్లు ఎమ్మెల్యే విజయ్ చంద్ర సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పురపాలక సంఘం 19, 23, 24, వార్డులకు చెందిన కౌన్సిలర్లు మంతిన రవికుమార్, ఆయన తల్లి, 19వ వార్డు కౌన్సిలర్ బోదయ్య ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రవికుమార్ వైఎస్ఆర్సిపి ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు రెండుసార్లు కౌన్సిలర్గా గెలుపొందారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచారు.

ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చి ఎమ్మెల్యే విజయ్ చంద్ర నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషి నచ్చి పార్టీలో చేరుతున్నట్లు పురాభివృద్ధికి తమవంతుగా ముందుకు వచ్చినట్లు కౌన్సిలర్ తెలిపారు ఎమ్మెల్యే విజయ్ చంద్ర పార్టీ కండువాలు వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు మున్సిపాలిటీ అభివృద్ధికి అందరం కలిసి సాగుదామని ఆయన అన్నారు.

### పార్టీ పట్ల నిబద్ధతతో

## వ్యవహరించండి..

### కౌన్సిలర్లను ప్రశంసించిన వైఎస్ జగన్ -ప్రలోభాలకు, బెదిరింపులకు లొంగొద్దు



**పాలకొండ, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్**

అనారోగ్యంతో మృతి చెందిన వైయస్సార్సీపీ సీనియర్ నేత పాలసవలస రాజ శేఖరం కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం వైఎస్.జగన్‌ను పార్టీ సీని యర్ నేతలు, పాలకొండ నగర పంచాయితీ కౌన్సిలర్లు కలిశారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఉపఎన్నికల్లో అధికార తెలుగుదేశం పార్టీకి బలం లేకపోయినా ఎన్నికల్లో గెలుపు కోసం అక్రమాలకు పాల్పడ్డంతోపాటు తమను పలు రకాలుగా బెదిరించిందని కౌన్సిలర్లు జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. రెండు దఫాలుగా నగర పంచాయితీ చైర్ పర్సన్ ఎన్నిక వాయిదా పడిందని ఇప్పటికీ అధికార పార్టీ నేతలు ప్రలోభాలు, బెదిరింపులకు పాల్పడుతున్నారని వివరిం చారు. అధికార బలంతో ఎన్ని రకాలుగా ఒత్తిడి తీసుకొచ్చినా పార్టీ పట్ల నిబద్ధత తో నిలబడ్డారని వైయస్సార్సీపీ కౌన్సిలర్లను వైఎస్.జగన్ ప్రశంసించారు.

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక నిర్వహణకు

## పక్కా ఏర్పాట్లు చేయాలి

### ఉత్తరాంధ్ర జిల్లాల ఏఆర్వోలతో రిటర్నింగ్ అధికారి ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్**

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గ స్థానంలో ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నిక నిర్వహణకు సంబంధించి పక్కా ఏర్పాట్లు చేయాలని, శాంతిభద్రతల సమస్య రాకుం డా అప్రమత్తంగా వ్యవహరించాలని ఉమ్మడి జిల్లా ఏఆర్వో లను రిటర్నింగ్ అధికారి, విశాఖపట్టణం కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఎక్కడా ఎలాంటి లోపాలు తలెత్తకుండా సమన్వయంతో వ్యవహరించాలని, ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో ఉమ్మడి జిల్లాల అధికారులతో గురు వారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఎన్నిక నిర్వహణలో అనుసరించాల్సిన పద్ధతులు, తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో వ్యవ హరించి ఎన్నికను ప్రశాంతంగా జరిగేలా చూడాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల గుర్తింపు, జాబితా రూపకల్పన, బ్యాలెట్ పేపరు తయారీ, గుర్తుల కేటాయింపు తదితర అంశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. సాంకేతికపరమైన విషయాల్లో ఆచితూచి వ్యవ హరించాలన్నారు. పోలింగ్ మెటీరియల్ అందజేత, స్వీకర ణ విషయంలో జాగ్రత్తగా ఉండాలని, జవాబుదారీతనం ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. పోలింగ్ ముందు రోజే సిబ్బంది ఆయా కేంద్రాలకు చేరుకోవాలని చెప్పారు. వారికి స్థానిక అధికారులు తగిన మిగతా 2లో

### నక్కపల్లిలో ఏపీఐఐసీ

## భూములను పరిశీలించిన కలెక్టర్



**నక్కపల్లి, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్**

అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ నక్కపల్లిలో పర్యటించారు. గురువారం ఏపీఐఐసీ భూములను పరిశీలనకు విచ్చేసిన కలెక్టర్ కాగిత, పాటిమీద, మూలపర, బోయపాడు, రాజయ్యపేట, బోడిగల్లం, గ్రామాల భూమిని పరిశీలిం చారు. రాజయ్యపేటలో కలెక్టర్ కాంట్రాక్టర్ క్యాంపు పరిశీలించారు. పనులు వివరాలు అడిగి తెలుసుకుని పనులు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మూలపర వద్ద కరెంట్ సబ్ స్టేషన్ స్థలమును పరిశీలించారు. సబ్ స్టేషన్ ఇక్కడే ఉంచాలా వేరే ప్లేస్‌కి బదిలీ చేయాలన్నది త్వరలో చూస్తామన్నారు. పెద్ద బోదిగల్లం వద్ద ఏర్పాటు చేసే ఆర్ అండ్ ఆర్ నిర్వాసితుల కాలనీలో అన్ని సదుపాయాలు కల్పించాలని ఏపీఐఐసీ అధికారులను కలెక్టర్ స్పష్టం చేశారు. నక్కపల్లి లో 1000 ఎకరాలల్లో బల్క్ డ్రగ్ సేకరిస్తున్నామని అన్నారు మిగిలిన భూముల్లో స్టీల్ ప్లాంట్ వస్తున్నట్టు వెల్లడించారు. ఏపీఐఐసి మిగతా 2లో

### విశాఖ ఎయిర్‌పోర్టులో

## మాజీ సీఎం జగన్‌కి ఘన స్వాగతం





**విశాఖపట్నం, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్**

శ్రీకాకుళం జిల్లా పర్యటన భాగంగా విశాఖ నగరానికి చేరు కున్న మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి విశాఖ ఎయి ర్పోర్టులో ఘన స్వాగతం లభించింది. స్వాగతం పలికిన వారిలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్, మాజీ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ ,పశ్చిమ నియోజక వర్గ సమన్వయకర్త డా.మళ్ళ విజయప్రసాద్ గాజువాక సమన్వయ కర్త తిప్పల దేవన్ రెడ్డి తదితరులున్నారు. పర్యటన ముగించుకున్న అనంతరం విశాఖ ఎయిర్ పోర్టుకు చేరుకున్న జగన్‌ను వైఎస్ఆర్సిపి చెందిన ముఖ్యనేతలు, కలిశారు.

### సేంద్రీయ వ్యవసాయానికి

## ప్రతిపాదనలు రూపొందించండి

### జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

**పాడేరు, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్**

సేంద్రీయ వ్యవసాయాభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఖరీఫ్ కార్యచరణ ప్రణాళికలు 25-26 ఆర్థిక వ్యవసాయానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాల న్నారు. రానున్న మూడు, నాలుగేళ్లలో సేంద్రీయ వ్యవసా యంగా జిల్లాగా అభివృద్ధి చేయాలని అన్నారు. గురువారం కలెక్టరేట్ నుండి ఐటిడిఏ పి.ఓలు, వ్యవసాయాధికారులు, ఉద్యాన వన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్తీష్ గడ్ రాష్ట్రం దంతెవాడ జిల్లాలో సేంద్రీయ వ్యవసాయాన్ని అమలు చేస్తున్నారని దానిని ఆదర్శంగా తీసుకుని జిల్లాలో అమలు చేయాలని స్పష్టం చేసారు. జిల్లాలో 1 లక్ష 25 వేల ఎకరాల్లో సేంద్రీయ వ్యవసాయం చేస్తున్నారని పేర్కొన్నారు. గిరిజన రైతులు సాగు చేస్తున్న పట్టా భూములు, అటవీ భూముల్లో ఎరువులు వినియోగిస్తున్న రైతులు ఎంత శాతం వినియోగిస్తున్నారో సమగ్రమైన సర్వే చేయాలని సూచిం చారు. మండల వ్యవసాయాధికారి నేతృత్వంలో రెవెన్యూ



గ్రామాల పరిధిలో గ్రామ సర్వేయరు, వి.ఆర్.ఓ, గ్రామ వ్యవసాయ సహాయకులు, మిగతా 2లో

# దివంగత పాలవలస రాజశేఖరం కుటుంబ సభ్యులకు వైఎస్ జగన్ పరామర్శ





**పాలకొండ, ఫిబ్రవరి 20, మేజర్‌న్యూస్**

ఇటీవల అనారోగ్యంలో చికిత్స పొందుతూ మరణించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ మాజీ సభ్యులు దివంగత పాలవలస రాజశేఖరం కుటుంబాన్ని వైయస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్ ఇవాళ పరామర్శించారు. మధ్యాహ్నం రెండు గంటలకు విశాఖపట్నం నుంచి పాలకొండ చేరుకున్న జగన్‌కు వైయస్సార్సీపీ నేతలు, ప్రజలు, కార్యకర్తలు స్వాగతం పలికారు. రాజాం జంక్షన్, కోట దుర్గ జంక్షన్ గుడి, ఆర్టీసీ కాంప్లెక్ మీదుగా పాలవలస రాజశేఖరం ఇంటికి చేరుకున్న వైయస్.జగన్ దివంగత రాజశేఖరం చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం రాజశేఖరం సతీమణి పాలవలస ఇందుమతి, కుమార్తె మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి, కుమారుడు ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక నిర్వహణకు

(మొదటి పేజీ తరువాయి)

వసతి కల్పించాలని, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా చూడాలని, తాగునీరు, ఆహారం అందజేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ ఉండేలా చూసుకోవాలని సంబంధిత అధికారులకు చెప్పారు. పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు తెలపాలని, కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసుకోవాలని ప్రక్రియకు సంబంధించిన సమాచారం చేరవేతలో జాగురూకతతో వ్యవహరించాలని సూచించారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి సమావేశానికి హాజరైన ఏఆర్వోలు, పోలీసు అధికారులు అక్కడి పరిస్థితులను రిటర్నింగ్ అధికారికి వివరించారు. వారు చేపడుతున్న చర్యల గురించి తెలిపారు. విశాఖపట్టణం ఏఆర్వో బీహెచ్ భవానీ శంకర్, అల్లూరి సీతారామరాజు ఏఆర్వో పద్మలత, అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాల ఏఆర్వోలు పాల్గొన్నారు.

# నక్కపల్లిలో ఏపీఐఐసీ ..

(మొదటి పేజీ తరువాయి)

కాంట్రాక్టు పనులను పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. పనులను వేగవంతం చేయడంలో సహకరించిన ఆర్డీవో, తాసిల్దార్, సిఐలను కలెక్టర్ అభినందించారు. ఆమె వెంట ఏపీఐఐసి జెడ్.ఎమ్. నరసింహారావు, డిప్యూటీ జోనల్ మేనేజర్ శీనుబాబు, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజేందర్ రెడ్డి, తాసిల్దార్ నరసింహారావు, నక్కపల్లి సిఐ కుమార్‌స్వామి, సంబందిత అధికారులు ఉన్నారు.

# సేంద్రీయ వ్యవసాయానికి..

(మొదటి పేజీ తరువాయి)

వెలుగు సిబ్బంది బృందంగా ఏర్పడి సర్వే చేయాలని సూచించారు.

### ఆర్గానిక్ జిల్లాగా అభివృద్ధికి కృషిచేయండి

జిల్లాను ఆర్గానిక్ జిల్లా అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కాఫీ హౌస్లో వ్యవసాయ, ఉద్యానవన, జెడ్ బి ఎన్ ఎఫ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తి స్థాయి ఆర్గానిక్ వ్యవసాయ జిల్లాగా మార్చేందుకు అనుగుణంగా 2025-26 ఖరీఫ్ కార్యచరణ ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ప్రతీ రైతుకు ఆర్గానిక్ సర్టిఫికేట్ వచ్చే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో పర్చువల్గా ఐటిడిఏ పిఓలు డా.ఎం.జె.అభిషేక్ గౌడ, కట్టా సింహాచలం, దంతెవాడ కలెక్టరేట్ నుండి ఆకాష్ బద్వే, ప్రత్యక్షంగా జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి ఎ.రమేష్ కుమార్ రావు, డిపి ఎం భాస్కర రావు, మండల వ్యవసాయాధికారి తదితరులు పాల్గొన్నారు.

# అందరి మద్దతు కూడగడతా

### రఘువర్మ విజయానికి కృషి చేస్తా -ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడు,. కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పల నాయుడు



**బాడంగి, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:**

అధిష్టానం నిర్ణయం మేరకు సమన్వయంతో పనిచేసి అందరూ మద్దతు కూడగడుతూ రఘువర్మ విజయానికి కృషి చేస్తానని కొప్పులవెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు అన్నారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడిగా తనను నియమించారు అని ఈ మేరకు పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసిందని పార్టీ అప్పగించిన బాధ్యతలను నెరవేరుస్తానని ఈ సందర్భంగా కొల్లి అప్పల నాయుడు తెలిపారు. ఉత్తర నియోజవర్గంలోని ఉపాధ్యాయుల అందరిని కలిసి పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థి పాకలపాటి రఘువర్మను గెలిపించాలని కోరుతానని చెప్పారు. పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తానని పేర్కొన్నారు. ఉపాధ్యాయునిగా ఉన్నత సేవలు అందించి, ఉత్తరాంధ్ర సమస్యలు మీద పోరాటాలు చేసిన ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థి రఘువర్మ గెలుపు కోసం అన్ని వర్గాల మద్దతును కూడగడతానని తెలిపారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రఘువర్మ లాంటి వ్యక్తులు శాసన మండలిలో నిలిస్తే విద్యా రంగం అభివృద్ధికి మంచి నిర్ణయాలు తీసుకుంటారని పేర్కొన్నారు. టిడిపి హయాంలోనే ఎక్కువ టీచర్ పోస్టులు నియామకాలు జరిగాయని, 30 శాతం మించిన ఫిట్ మెంట్ ఇచ్చింది ఒక్క చంద్రబాబే అని ఆయన అన్నారు విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో పారదర్శకమైన బదిలీ నియామావళి సిద్ధం చేస్తున్నారని, జూనియర్ కళాశాలలు మెరుగు పరుస్తున్నారని, మోడల్ స్కూల్ కోసం కూడా సర్వీస్ రూల్ తీసుకొస్తున్నారని ఉపాధ్యాయులంతా రఘువర్మకు మద్దతుగా నిలవాలని ఆయన కోరారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ తరగతులు

**సారవకోట, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:**

సారవకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీరో నుండి ఐదు సంవత్సరాల లోపల వయసు గల చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం తో పాటు చిన్నారులను ఎల్కేజీ యూకేజీ చదువుతున్న పిల్లలు మాదిరిగానే విద్యాభ్యాసము పట్ల అవగాహనలు ఎలా కల్పించాలి వారి ఊహలకు అనుగుణంగా వివిధ రకాల బోధనలు నేర్పించుటకు గత మూడు రోజులుగా ఈ శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి ఇకపై ప్రభుత్వం నూతన విధానం అమలు చేస్తున్నందున అంగన్వాడీ కేంద్రాలలో ఈ చిన్నారులకు వివిధ రకాల బోధనలు నేర్పిస్తుంది సిడిపిఓ కంచి కామాక్షి ఎంఈఓ ఎంవి రమణ తెలియజేశారు ఈ కార్యక్రమంలో శిక్షణ ఇచ్చే ఉపాధ్యాయులు అంగన్వాడీ సూపర్వైజర్లు సుజాత పద్మావతి సుమలత అంగన్వాడి కార్యకర్తలు శిక్షణలలో పాల్గొంటున్నారు.



# ఇంటర్మీడియట్ విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ



**సారవకోట, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:**

సారవకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు మార్చి 1వ తేదీ నుండి పబ్లిక్ పరీక్షలు నిర్వహింపబడు తున్నందున ఈనెల 22 నుండి విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వి.సుశీల్‌కుమార్ తెలిపారు మొదటి సంవత్సరము 111 మంది ద్వితీయ సంవత్సరం 74 మంది ఈ పరీక్షల్లో హాజరవుతున్నట్లు తెలియజేశారు ఒక్క నిమిషము ఆలస్యమైనా పరీక్షలో రాసేందుకు వీలు పడదని తెలియజేశారు నేడు శుక్రవారం వీడ్కోలు సభ నిర్వహించబోతున్నట్లు తెలియజేశారు.

# పిఎం జెజె బీమా అందజేసిన ఎస్బీఐ బ్రాంచిమేనేజర్



**కురుపాం, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:**

ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం లబ్ధిదారులు శంబంగి పద్మావతి కి రెండు లక్షల రూపాయల చెక్కు ను కురుపాం ఎస్బీఐ బ్రాంచ్ మేనేజర్ ఎం నరేష్ కుమార్ అందజేశారు. కురుపాం పంచాయతీ సీతంపేట గ్రామానికి చెందిన శంబంగి సింహాచలం మృతిచెందారు. ఆయన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన ఖాతాదారు కావటంతో ఆ భీమా మొత్తం ఆయన భార్య శంబంగి పద్మావతి కిఅందజేశారు.కష్టకాలంలో ఉన్న తమ కుటుంబం ను పిఎం జెజె భీమా యోజన పథకం ఆదుకుందని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తం

### - అవగాహన కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ రవికుమార్



**ఆమదాలవలస, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్**

ప్రతి ఒక్కరూ బ్యాంకింగ్ వ్యవస్థ, డిపాజిట్ ఖాతాల గురించి అవగాహన కలిగి ఉండాలని ఆమదాలవలస యూనియన్ బ్యాంకు మేనేజర్ సి.హెచ్ రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండల వెలుగు కార్యాలయంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా, డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాపును గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలని తెలిపారు. బ్యాంకు అందిస్తున్న సేవలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంక్ అకౌంట్ గురించి గుర్తుతెలియని వ్యక్తులు అడిగినప్పుడు సమాచారం ఇవ్వరాదని సూచించారు. సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్యాంకు సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం జి.నారాయణరావు, వర్క్ షాప్, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ వి.ఆంజనేయులు, ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్, ట్రైనర్ ఎస్. హరి, ఎ.హరనాథ్, ట్రైనర్ ఎస్.రాంబాబు, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ సి.హెచ్ వెంకటేష్, ద్వాక్రా సిబ్బంది పాల్గొన్నారు.

# మీ అందరికి అండగా ఉంటా..



**పాలకొండ, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:**

వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలకొండ పట్ట ణంలోని గురువారం పాలవలస కుటుంబాన్ని పరామ ర్శించారు. ముందుగా వీరఘట్టం రోడ్డులోని హెలిప్యాడ్ దగ్గర నుంచి రోడ్డు మార్గంలో పట్టణంలోని పాలవలస ఇంటికి చేరుకున్నారు. ఇంటి ముందు ఉన్న వేదిక మీదు వున్న ఎమ్మెల్సీ విక్రాంత్, తనయుడు మణికంఠ, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతిలను పరామర్శించి, పాలవలస రాజ శేఖరం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిం చారు. వెంటనే ఇంటిలోకి వెళ్లి పాలవలస ఇందుమతిని పరామర్శించారు. పాలవలస రాజశేఖరం గురించి కొద్ది గా సేపు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జగన్మో హన్ రెడ్డి మాట్లాడుతూ పాలవలస రాజశేఖరం లేని లోటుమీ కుటుంబంతోపాటు ఉత్తరాంధ్ర ప్రజ లందరికీ ఉందన్నారు. రాజశేఖరం ఛరిష్మా ఏ మాత్రం తగ్గకుండా ప్రజాక్షేత్రంలో ఆయన వారసులగా సేవలందించాలని, తాను, పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పిం చారు. అనంతరం పాలకొండ నగర పంచాయతీ కౌన్సిలర్లతో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ మధ్యకాలంలో నగర చైర్మన్ ఎన్నిక పరిణా మాలపై ఆరా తీసి కౌన్సిలర్లు ఐక్యత పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క కౌన్సిలరు ప్రత్యేకంగా మాట్లాడి ప్రస్తుత రాజకీయ కాలుష్యంలో గంజాయి వనంలో తులసి వనంలో పాలకొండ వైసీపీ కౌన్సిలర్లు నైతికతకు కట్టుబడి ఉండటం హ్యాట్సాఫ్ అని కొనియాడారు. ఈ సందర్భంగా ఒక్కొక్క కౌన్సిలర్లు జగన్ సెల్ఫీ దిగారు. చైర్మన్ ఎన్నికలో మరింత ఐక్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమాలను విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు దగ్గరుండి జగన్మోహన్ రెడ్డి పర్యటన ఏర్పాట్లు చూసుకున్నారు.

### పాలవలస కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ అధినేత -ఒక్కొక్క కౌన్సిలరును ప్రత్యేకంగా అభినందించిన వైయస్ జగన్



# మహా కుంభమేళాకు ఆర్టీసీ సేవలు అమోఘం

- సుఖంగా , సురక్షితంగా గమ్యానికి చేర్చిన ఆర్టీసీ కి అభినందనలు
- అందుబాటులో టిక్కెట్ల ధరలు, సుచి , రుచి కరమైన భోజనం ఏర్పాట్లు పై హర్షం
- ఆర్టీసీవైపు మొగ్గు చూపుతున్న కుంభమేళ భక్తులు
- జిల్లా నుండి అయిదు బస్సులు నడిపిన ఆర్టీసీ

**మక్కువ , ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:-**

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) ప్రయాణికులు నుండి శభాష్... అనిపించుకుంటుంది. విషయం ఏమిటంటే.? ప్రపంచవ్యాప్తంగా ఎదురుచూస్తున్న ఉత్తర ప్రదేశ్‌లో జరుగుతున్న మహా కుంభమేళ కు ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం డిపో నుండి ప్రయాణికులకు అందుబాటులో ఉండే టిక్కెట్‌తో ప్రత్యేకమైన



బస్సులు నడిపించింది. అనుభవం కలిగిన డ్రైవర్లతో ప్రయాణికులను సుఖంగా, సురక్షితముగా గమ్యస్థానానికి చేర్చడంతో ప్రయాకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏపీఎస్ఆర్టీసీ బస్సు ద్వారా మహా కుంభమేళాకు వెళ్లి వచ్చిన భక్తులు అందించిన సమాచారం మేరకు.. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విజయనగరం డిపో నుండి మహా కుంభమేళాకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం గడచిన కొద్దిరోజులుగా ప్రత్యేక బస్సులు నడపడం విశేషం. ఇందులో భాగంగా ఇప్పటికే రెండు బస్సులు ద్వారా ప్రయాణికులు సురక్షితంగా, సౌకర్యంతంగా ఏ విధమైన ఇబ్బందులకు గురికాకుండా యాత్రకు తీసుకువెళ్లి, ముగించుకొని తిరిగి గమ్యస్థానానికి చేరుకోవడంతో ఆర్టిసి ప్రయాణికుల మదిలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ప్రయాణికులకు భద్రత కల్పించడమే గాక వారికి రుచి, సుచి, శుభ్రమైన భోజన సదుపాయం కల్పించడంతో ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ప్రయాణికుల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముందుగా చెప్పిన ప్రకారం యాత్రలన్నీ చూపించడమే కాక, ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా వారిని గమ్య స్థానాలకు చేర్చడంలో ఏపీఎస్ఆర్టీసీ సిబ్బంది కి ప్రయాణికులు అయిపోయిన తీస్తున్నారు. ఇంతవరకు ఆర్టీసీ పై ఉన్న ముద్రను తొలగించుకొని , ఉత్తరప్రదేశ్లో ప్రయాగరాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు సౌకర్యంతమైన అయ్యానాన్ని అందిస్తూ అందిస్తూ , ప్రయాణికులచే శభాష్ ఏపీఎస్ఆర్టీసీ అనిపించుకోవడం విశేషం. మహా కుంభమేళ యాత్రలో భాగంగా బ ఈనెల 12వ తేదీ బుధవారం నాడు విజయనగరం ఆర్టీసీ డిపో నుండి బయలుదేరిన 35 మంది ప్రయాణికులు సుఖంగా , సౌకర్యంగా యాత్రను ముగించుకొని తిరిగి గురువారం మధ్యాహ్నం గమ్యస్థానానికి చేరుకోవడం గమనార్హం. ముందుగా ప్రకటించిన మేరకు ప్రయాణికులకు మహా కుంభమేళాతో పాటు అయోధ్య శ్రీరామ్ మందిరం , కాశి , గయ , భువనేశ్వర్ , పూరి తదితర సమీపంలో ఉన్న పుణ్యక్షేత్రాలకు భక్తులను చేరవేసి అక్కడ వారి దర్శనానికి కావలసిన సలహాలు సూచనలు చేయడంపై ప్రయాణికులతో ఆర్టీసీ సిబ్బంది మెలిగిన తీరు కు మన్ననలు పొందారు. ఇంతటి రద్దీలో కూడా బస్సులో ప్రయాణించే ప్రయాణికులకు ఇసుమంత కూడా అసౌకర్యం కలగకుండా , ప్రయాణికుల భద్రతకు ప్రత్యేక బాధ్యత వహిస్తూ సమయానికి రుచికరమైన భోజన సౌకర్యం కల్పించడంతో ఆర్టీసీ ప్రత్యేక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొనుందని ప్రయాణికులు వాపోతున్నారు. మహా కుంభమేళాకు వెళ్లి అనేకమంది భోజన సౌకర్యం లేక ఇబ్బందులకు గురు కావడం తాము కల్లారా చూసాము. కానీ ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన మాకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా తమను గమ్యస్థానానికి ఆర్టీసీ సిబ్బంది



చేర్చినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు అంటూ పలువురు ప్రయాణికులు అంటున్నారు. ఇందులో భాగంగా మరో బస్సు తిరిగి ప్రయాణంలో ఉందని , శుక్రవారం నాడు మరో రెండు బస్సులు ద్వారా ప్రయాణికులను ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు తరలించనున్నామని చెప్పేందుకు గర్వంగా ఉందని విజయనగరం డిపో మేనేజర్ జె శ్రీనివాసరావు అన్నారు. ఏదిఏమైనా ఏపీఎస్ఆర్టీసీ సేవలను ప్రజలు గుర్తించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన ఈ సందర్భంగా తెలిపడం విశేషం.

## ఉత్తరాంధ్ర సాగునీటి ప్రోజెక్టుల కోసం మాట్లాడండి



**అనకపల్లి, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ :**

ఉత్తరాంధ్ర లో పెండింగులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులపై రాష్ట్ర శాసనసభలో మాట్లాడి ప్రభుత్వం నుండి నిధులు విడుదల అయ్యేటట్టు చర్యలు తీసుకోవాలని మాజీమంత్రి అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ను ఉత్తరాంధ్ర చర్చావేదిక కో కన్వీనర్, లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు గురువారం కొణతాల తో క్యాంపు కార్యాలయంలో సమావేశమై పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించిన అనంతరం భీశెట్టి విలేకరులతో మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా లోని మహేంద్ర తనయ,నాగావళి నదిపై ఉన్న నారాయణ పురం ఆనకట్ట తో పాటుగా విజయనగరం జిల్లాలో ని తోటపల్లి, ఝ%శీ% జావతి,వెంగలరాయ,రామతీర్థ సాగరం,విశాఖపట్నం జిల్లాలో ని రైవాడ జలాశయాల పనులు పెండింగులో ఉన్నాయని,శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలోని ప్రధాన కాల్వల దుస్థితి చూసి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని చిన్నపాటి మరమ్మతులకు కూడా ప్రభుత్వం నిధులు విడుదల చెయ్యలేని పరిస్థితి నెలకొందని 2025,26 వార్షిక బడ్జెట్లో ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పూర్తి చేయడం కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయాలని భీశెట్టి కోరారు,రాష్ట్ర శాసనసభ సమావేశాల అనంతరం ఉత్తరాంధ్ర చర్చా వేదిక అద్వర్యం లో జలవనరులు,సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణపై ప్రత్యేక సదస్సు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉత్తరాంధ్ర ప్రోజెక్టుల పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు,ఈ సందర్భంగా డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ రాసిన పునాది స్థాయి లో విద్యా నైపుణ్యాలు పెంపొందించడం ఎలా అనే పుస్తకాన్ని కొణతాల విడుదల చేశారు.

## రోడ్డు భద్రతపై అవగాహన అవసరం

## రఘు బి ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీశ్ పండా

**విశాఖపట్నం ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ :**

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్క రించుకొని దాకమర్రి లోని రఘు బి ఫార్మశీ కళాశాల విద్యార్థులు జాతీయ రహదారి పై ర్యాలీ చేపట్టారు. విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజలకు, వాహనచోదకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీశ్ పండా మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చునన్నారు వాహనాలు నడిపే వారు విధిగా రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వలనే ఏటా చాలా మంది వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారన్నారు. సీటు బెల్టులు, హెల్మెట్లు ధరించడం వంటి రహదారి భద్రతా చర్యలను అమలు చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం ఈ వారోత్సవాల ముఖ్య లక్ష్యం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీశ్ పండా, ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ ఎల్ .రమణమ్మ టి. ప్రియాంక, బాలకృష్ణ, దుర్గరావు తదితర ఫాకల్టీ మెంబెర్స్ పాల్గొన్నారు

## విదేశీ విద్యలో 60శాతం ఉపకార వేతనాలు

### -'యూనీ ఎక్సపర్ట్' ఆధ్వర్యంలో 21న గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్**

విదేశీ విద్యనభ్యసించాలనుకునే వారికి 'యూనీ ఎక్స్‌పర్ట్' సంస్థ ఓ అద్భుత అవకాశం కల్పిస్తోంది. అందుకోసం ఈ నెల 21న ద్వారకానగర్‌లోని సంస్థ కార్యాలయంలో నిర్వహించనున్న 'గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్' వేదిక కానుందని వైజాగ్ బ్రాంచ్ మేనేజర్ అనిత కొమ్మరాజు గురువారం మీడియాకు తెలిపారు. సదస్సులో యూఎస్, యూకే, కెనడా, ఆస్ట్రేలియా, దుబాయ్, జెర్మనీ దేశాలకు చెందిన 20కిపైగా యూనివర్శిటీ ప్రతినిధులు పాల్గొంటారన్నారు. అప్లికేషన్ ప్రాసెస్, వీసా సర్వీస్, మాక్ ఇంటర్వ్యూతో పాటు విద్యార్థులు 60శాతం ఉపకార వేతనాలు పొందే అవకాశం ఈ సదస్సులో లభించనుందన్నారు. ఆన్ స్పాట్ ప్రొఫైల్ అసెస్మెంట్ పొందగోరే విద్యార్థులు నేరుగా విశ్వవిద్యాలయ మాట్లాడొచ్చన్నారు. విద్యార్థులకు లక్కీ డ్రా తీసి రూ.1లక్ష విలువ చేసే ఫ్రీ ఎయిర్ టికెట్ పొందే అవకాశం కల్పిస్తున్నామని, మరిన్ని వివరాలుకు 7785 968 968 ఫోన్ నంబర్‌లో సంప్రదించొచ్చన్నారు. సమావేశంలో శారన్, సైదా, రేఖ తదితరులు పాల్గొన్నారు.

## ఆటపాటలు విద్యాభివృద్ధికి సోపానాలు.

### -విద్యార్థుల మేధాశక్తిని పెంపొందిస్తాయి. -మండల విద్యాశాధికారులు ఎం చంద్రశేఖర్ డి ధర్మ శ్రీను.



**మెరకముడిదాం ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్.**

ఆట పాటలతోనే పిల్లల మేధాశక్తి పెంపొంది తదనుగుణంగానే విద్యాభివృద్ధి చెందుతుందని మండల విద్యాశాఖ అధికారులు ఎం. చంద్రశేఖర్ టీ. ధర్మ శ్రీను అన్నారు." జ్ఞాన జ్యోతి శిక్షణా తరగతులలో భాగంగా 3వ రోజున మెరకముడిదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగినది. ఈ శిక్షణలో వివిధ రకాల చార్టులతో పాటు సృజనాత్మక కృత్యాలు ప్రదర్శించటం జరిగింది. ఈ కార్యక్రమంలో శిక్షణకు డిఆర్పీలుగా ఎ.రమేష్, టి. శ్రీదేవి ఎ. చంద్రశేఖర్, కె.వి కామేశ్వరరావు, లక్ష్మిలు వ్యవహరించారు. వీరి ఆధ్వర్యంలో శిక్షకులకు శిక్షణ ఇవ్వడం జరిగినది. గురువారం సిడిపిఓ శిక్షణ కార్యక్రమం కేంద్రాన్ని సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు.

## 10.వ.తరగతిప్రీ ఫైనల్ పరీక్షల నిర్వహణను పరిశీలించిన ఎమ్ ఇ ఓ ఏ.తిరుమలప్రసాద్





**రామభద్రపురం స్వూర్య న్యూస్**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించబడుతున్న సోషల్ స్టడీస్ ప్రీ ఫైనల్ పరీక్షల నిర్వహణను మండల విద్యాశాఖ అధికారి శ్రీ తిరుమల ప్రసాద్ పరిశీలించారు. పరీక్ష పత్రం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ముందుగా తెలిసిన జవాబులు వ్రాసి తర్వాత కష్టమైన జవాబులు వ్రాయండి సూచన చేశారు. విద్యార్థులు ప్రశ్నల యొక్క నంబర్లను విధిగా వేసే అలవాటును కలిగి ఉండాలని అన్నారు. పరీక్ష పేపర్ దిద్దినపుడు నంబర్లకు కేటాయించబడిన మార్కులతో ఫైనల్ పరీక్షలలో మార్కులు వేయబడతాయిగనుక ఈ విధానాన్ని విద్యార్థులు జాగ్రత్తగా పాటించాలని అన్నారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుల ఎం నాగభూషణరావు, పాఠశాల కార్యదర్శి రెడ్డి ప్రభాకర్ రావు, మురళీధర్ రావు, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు, కె.దాలి నాయుడు, కె జయ, ఐ. శాంత కుమారి, ఈ నిర్మల పరీక్షలు నిర్వహణలో పాల్గొన్నారు.





## పారిశుద్ధ్యం ,ఉపాధి పనులు పరిశీలన





**పార్వతీపురం రూరల్ ఫిబ్రవరి 20 ( మేజర్ న్యూస్):**

మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ మట్టి పనులను ఇన్చార్జ్ ఎంపిడిఓ జివి రమణమూర్తి. గురువారం ఎల్ ఎన్ పురం, జమదాల గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను నేరుగా పరిశీలించి వేతన్దారులతో మాట్లాడారు. కొలతలు సక్రమంగా ఉండాలని, ప్రతి వేతన్దారుడు కి గిట్టుబాటు అయ్యేలా కూలీలు పనులు చూపాలని, ఎప్పటికప్పుడుకి క్షేత్రస్థాయిలో వేతనం ధరల హాజరును మెట్లు మాస్టర్లు వేసి కార్యాలయంలో ఆన్లైన్ చేయాలని సూచించారు. సంబంధిత ఉపాధి హామీ అధికారులు క్షేత్ర పర్యటనలు చేయాలని ప్రాధాన్యత పరంగా గ్రామస్థాయిలో పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు . వడదెబ్బలు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనంతరం జమ్మిడివలస గ్రామంలో జరిగిన పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కాలువల్లో పూడికలు పూర్తిస్థాయిలో తొలగించాలని అలాగే తొలగించిన వ్యర్థాలను యుద్ధ ప్రాతిపదికన తరలించాలని పంచాయతీ కార్యదర్శి కు అన్నారు. రక్షిత మంచినీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని పైప్ లైన్లు మరమ్మత్తుల గురైతే వాటిని మరమ్మతులు చేయాలని ప్రతి ఒక్కరూ బహిరంగ మలమూత్ర విసర్జన చేయకుండా వారి అవగాహన కల్పించాలని అన్నారు.

## మాజీ సీఎం వైయస్ జగన్ కలిసిన జిల్లా వైసీపీ నాయకులు



**ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని విశాఖపట్నం ఎయిర్పోర్టులో గురువారం మర్యాదకపూర్వకంగా మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి పార్లమెంట్ వైసిపి నియోజకవర్గ పరిశీలకులు కరణం ధర్మశ్రీ, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, అనకాపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, విశాఖ పశ్చిమ వైసీపీ సమన్వయకర్త మల్ల విజయప్రసాద్, గాజువాక నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త తిప్పల దేవాన్ రెడ్డి లు స్వాగతం పలికి కలిసి పలు విషయాలపై చర్చించారు

## మా సేవలను గుర్తించి డిఈఓ కు తెలపండి.

### -మండల ఎంటిఎస్ టీచర్స్ ఎంఈఓ కు మెమొరాండం.!

### -సమస్యలపై డిఇఓ కు నివేదిస్తానన్న ఎంఈఓ: ఎం. చంద్ర శేఖర్.!




**మెరకముడిదాం ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్.**

మండలంలో 2024- 25 సంవత్సరములో 98 ఎంటీఎస్ టీచర్లను ప్రభుత్వం నియమించింది. ఈ నియామకం జరిగిన నాటి నుంచి నేటి వరకు రెగ్యులర్ టీచర్స్ మాదిరి గానే పాఠశాలల్లో నిరంతరం సేవలను అందిస్తున్నారు. ఇదే విషయము మండల ఎం టి ఎస్ టీచర్స్ యూనియన్ ఎంఈఓ ఎం. చంద్రశేఖర్ కు గురువారం వినత పత్రం రూపం లో సమర్పించింది. ఎంఈఓ గా మీరు గనక మా సేవలను గుర్తించినట్లయితే మా అభిప్రాయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి వారికి పంపించవలసిందిగా ఆ వినత పత్రంలో ఎంటీఎస్ టీచర్స్ విభాగం పేర్కొంది. ఇదిలా ఉండగా ఎంటిఎస్ టీచర్స్ విభాగం సమర్పించిన వినతి పత్రంపై స్పందించిన మండల విద్యాశాఖ అధికారి ఎం చంద్రశేఖర్ వినత పత్రంలో ఉన్న పూర్తి విషయాలను జిల్లా విద్యాశాఖ అధికారి వారికి తెలియ చేస్తానని ఎంటిఎస్ టీచర్స్ కు తెలిపారు.

## నేరేడు బంద రోడ్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన అటవీశాఖ

**రావికమతం ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్:**



చీమలపాడు పంచాయతీ నేరేడు బంధ గ్రామానికి తారు రోడ్డు నిర్మాణానికి అటవీ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జెడ్ జోగంపేట నుంచి నేరేడు బంద్ వరకు ఉన్న 2.72 కిలోమీటర్ల కచ్చా రోడ్డు తారు రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు ఉపాధి హామీ పథకం లో భాగంగా రెండు కోట్ల 50 లక్షలు నిధులు మంజూరైన విషయం తెలిసిందే. అయితే ఈ రహదారిలో 1.94 కిలోమీటర్లు పొడవునా ఉన్న రోడ్డు అటవీశాఖకు చెందింది. ఈ కారణంగా ఈ రోడ్డు నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నుంచి అటవీ శాఖకు ప్రతిపాదనలు అందేయి. ఈ విషయమై జిల్లా అటవీశాఖ అధికారి ఆదేశాల మేరకు చోడవరం ఫారెస్ట్ రేంజర్ పి ఆర్ వి వర్మ తో పాటు రావికమతం మండల రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించామని గురువారం విలేఖర్లకు తెలిపారు. ఈ రహదారి లో ఎటువంటి చెట్లు లేవని గత కొంతకాలంగా పూర్తిగా గిరిజనులు రహదారికి ఉపయోగిస్తున్నారని గుర్తించమన్నారు. ఈ కారణంగా అటవీ సాంద్రతకు ఎటువంటి నష్టం జరగదని భావించి రోడ్డు నిర్మాణానికి తమ శాఖ నుంచి అభ్యంతరం లేదని జిల్లా కలెక్టర్ కు నివేదిక పంపుతున్నామన్నారు. ఈ రోడ్డు పొడవు మొత్తం ఒక హేక్టర్ కన్నా లోపు ఉన్నందున రోడ్డు నిర్మాణానికి జిల్లా కలెక్టర్ అనుమతి ఇవ్వవచ్చునని రేంజర్ తెలిపారు.. ఇదిలా ఉండగా జిల్లా కలెక్టర్ నుంచి అనుమతి రాగానే రోడ్డు నిర్మాణ పనులు కూడా చేపడుతామని పంచాయతీరాజ్ ఇన్స్టిట్యూషన్ ఇంజనీర్ శ్రీనివాసరావు తెలిపారు.

## ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల జరుగుతు సందర్భముగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తాసిల్దార్



**గొలుగొండ మండలం ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్**

ఉపాధ్యాయుల ఎన్నికల జరుగుతున్న సందర్భంగా గొలుగొండ మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన తాసిల్దార్ పి శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో తన తోటి సిబ్బంది అయినా డిప్యూటీ తాసిల్దార్ చైన్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు నాగరాజు అండ్ చంద్రబాబు మరియు వీఆర్వో రాజబాబు పాల్గొని ఉన్నారని తాసిల్దార్ పి శ్రీనివాసరావు విలేకరుల సమావేశంలో తెలియపరిచారు

## అంగన్వాడీ కార్యకర్తలు జ్ఞాన జ్యోతి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

### -పార్వతీపురం మన్యం జిల్లా డీఈవో డాక్టర్. ఎన్.తిరుపతి నాయుడు.





**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 20, (మేజర్ న్యూస్).**

రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కార్యకర్తలకు అందిస్తున్న జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పార్వతీపురం మన్యం జిల్లా విద్యా శాఖ అధికారి డాక్టర్.ఎన్.తిరుపతి నాయుడు సూచించారు. గుమ్మ లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న జ్ఞాన జ్యోతి శిక్షణా కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో శిక్షణ పొందుతున్న అంగన్వాడీ కార్యకర్తలతో మాట్లాడారు. స్నేహభావ వాతావరణంలో చిన్నారులకు అంగన్వాడీ కార్యకర్తలే తల్లిగా వ్యవహరిస్తూ ఆటపాటలతో విద్యా బోధన చేపట్టే విధంగా విద్యాబోధన జరపాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులకు జ్ఞాన జ్యోతి పేరుతో మంచి శిక్షణ అందిస్తుందని అన్నారు. స్నేహ పూర్వక వాతావరణం లో ఆటపాటలతో విద్యాబోధన చేపట్టడం ద్వారా చిన్నారులు భయం వీడి ప్రతి పిల్లవాడు చదువు పట్ల ఆసక్తి కనబరుస్తారని తెలిపారు. అంగన్వాడి వర్కర్లకు 120 రోజుల శిక్షణ తరువాత సర్టిఫికెట్ అందిస్తారని అన్నారు. మొదట విడతగా ఆరు రోజులు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ ఏ విధంగా ఉంది, ఎంత మేరకు నేర్చుకున్నారు వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ చాలా ఆసక్తిగా ఉందని, చాలా విషయాలను నేర్చుకున్నామని అంగన్వాడి కార్యకర్తలు డిఇఒ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి. చంద్రశేఖర్, భద్రగిరి ఐసిడిఎస్ ఇన్చార్జి సిడిపిఒ ఎన్. రాజ్యలక్ష్మి, విద్యాశాఖ అధికారి-2, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం బిడ్డిక బీముడు, అంగన్వాడీ సూపర్వైజర్లు శ్రీదేవి, రేవతి, ఈశ్వరమ్మ, దౌలత్ ఉన్నిసా, ప్రియాంక, సిఆర్ఎంటి లు, రీసర్చ్ పర్సనల్ బంటు సింహాచలం టాటా సంస్థ ప్రతినిధి ఈశ్వరరావు, తదితరులు ఉన్నారు

## ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో 100 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ.



**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 20, (మేజర్ న్యూస్)**

మండలం లోని దుడ్డుకల్లు పంచాయితీ, బొడ్లగూడ గ్రామంలో సుమారు 100 మంది పేద గిరిజనులకు గురువారం పార్వతీపురం మన్యం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో దుప్పట్లు, దోమతెరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ మంచుపల్లి శ్రీరాములు మాట్లాడుతూ, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు, టార్పాలిన్ లు, దోమతెరలు, శానిటైజేషన్ కిట్లు పంపిణీ చేశామని తెలిపారు. మారుమూల గిరిజన ప్రజలకు వారి వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్త నిధులు ఉంచుతూ అవసరమైన వాళ్లకి పంపిణీ చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో పార్వతీపురం మనీ జిల్లా కలెక్టర్ వారి సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రెడ్క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

## శివరాత్రికి పటిష్ట బందోబస్తు

### -భోగాపురం రూరల్ సిఐ రామకృష్ణ



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:**

పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థంలో ఈనెల 26, 27 తేదీల్లో నిర్వహించనున్న శివరాత్రి జాతర మహోత్సవానికి పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు భోగాపురం రూరల్ సిఐ జి రామకృష్ణ తెలిపారు. నెల్లిమర్ల ఎస్ఐ బి గణేష్ తో కలిసి గురువారం ఆయన రామతీర్థం దేవస్థానాన్ని సందర్శించారు. భక్తుల దర్శనార్థం ఆలయంలో కొత్తగా ఏర్పాటు చేసిన క్యూలైన్లను పరిశీలించారు. ఆలయం లోపలికి వెళ్లేందుకు, బయటకు విచ్చేయడానికి అందుబాటులో ఉన్న మార్గాలను చూశారు. జాతర రెండ్రోజుల పాటు ఏర్పాటు చేసే పోలీసు బందోబస్తుపై ఆలయ సిబ్బందితో చర్చించారు. ఆయన మాట్లాడుతూ రామతీర్థం జాతరకు విచ్చేసే భక్తులు పోలీసు వారి సూచనలు విధిగా పాటించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తులసి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అక్కడ పర్యటన ...ఇక్కడ చేరికలు.

### -వైయస్సార్సీపీకు ఈదురుదెబ్బ టిడిపిలో చేరిన వైకాపా కౌన్సిలర్లు రానున్న రోజుల్లో మరికొందరు : ఎమ్మెల్యే



**పార్వతీపురం రూరల్ ఫిబ్రవరి 20 ( మేజర్ న్యూస్):**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మున్సిపాలిటీ పరంగా భారీ ఎదురు దెబ్బ తగిలింది అని చెప్పాలి. ఒకవైపు పార్టీ అధినేత మన్యం జిల్లా పర్యటనలో భాగంగా పాలకొండలో కాలు మోపినవేలే స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ కొందరు వైసీపీని వీడి తెలుగుదేశం కండువా కప్పుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన 19, 23 ,24 వార్డు కౌన్సిలర్లు మంత్రి రవి, ఆయన తల్లి తో పాటు బోదయ్య అనే ముగ్గురు కౌన్సిలర్లు గురువారం ఎమ్మెల్యే బోనల విజయ్ చంద్ర క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. ఈ సంఘటన వైకాపాశ్రేణులకు ఎంతో ఎదురుదెబ్బ తగిలినట్లే చెప్పాలి. ఎందుకంటే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా ఉంటూ మంత్రి రవి పార్టీ బలోపేతానికి తనదైన శైలిలో శ్రమించారు. అంత శ్రమించే నా యువ నాయకుడే హఠాత్తుగా పార్టీని వీడి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సైకిల్ ఎక్కడం చూస్తుంటే వైసీపీ శ్రేణుల్లో ఆ పార్టీ విధి విధానాలు పనితీరు పట్ల ఎంత వ్యతిరేకత ఉందో అర్థం చేసుకోవచ్చు. ఏదేమైనా రాజకీయాలనేటప్పుడు మార్పులు చేర్పులు సహజంగా ఉంటాయి. అయితే పార్టీ అధినేత స్వయంగా జగన్మోహన్ రెడ్డి పాలకొండలో పర్యటిస్తున్న వేళ ఈ పరిణామాలు చోటు చేసుకోవడం సర్వత్ర పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. కేవలం పార్టీ విధి విధానాలు నచ్చకే మంత్రి రవి పసుపు కండువా కప్పుకున్నారా..? లేక ఆయనకు గతంలో ఇచ్చిన పలు హామీలు భరోసా అమలు చేయకుండా పార్టీ మొండి చెయ్య చూపించింది అన్నది తేలాల్సి ఉంది. ఏదేమైనా పట్టణ విషయానికొస్తే మున్సిపాలిటీలో పట్టణ అధ్యక్షులు బాలకృష్ణతో కలిసి చక్రం తిప్పిన మంత్రి రవి ఒక్కపలంగా పసుపు కండువా కప్పుకోవడం వెనక కొందరు రాజకీయ మేధావులు చక్రంతిప్పినట్లే తెలుస్తుంది. స్థానిక ఎమ్మెల్యే విజయ్ చంద్ర రాజకీయాల్లో రోజురోజుకీ చూపిస్తున్న చొరవ, సమస్యల పరిష్కారానికి ఆయన తీసుకుంటున్న వ్యూహాత్మక నిర్ణయాలు రానున్న రోజుల్లో తెదేపాకు మరింత బలాన్ని చేకూరుస్తారనే చెప్పాలి .ఇప్పటికే మున్సిపాలిటీలో తెదేపా బలం సుమారు సగానికి చేరినట్లే అయింది. ఇదే బాటలో మరి కొందరు వైసీపీ కౌన్సిలర్లు రానున్న రోజుల్లో సైకిల్ ఎక్కితే మ్యాజిక్ ఫిగర్ దాటి తెదేపా కౌన్సిలర్ బలం పెరుగుతుంది. అదే జరిగితే మున్సిపల్ కార్యాలయంలో పసుపు జెండా ఎగరడం ఖాయమని భావించాలి. ఎందుకంటే మాజీ ఎమ్మెల్యే జోగారావు పట్ల అలాగే ప్రస్తుత మున్సిపల్ చైర్ పర్సన్ గౌరీశ్వర పట్ల అనేకమంది వైసిపి కౌన్సిలర్లు గుర్రుగా ఉన్నారు.

## పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు 10, 455 మంది విద్యార్థులు.

### -పకడ్బందీగా పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

### -మన్యం జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎన్.టి.నాయుడు.





**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 20, (మేజర్ న్యూస్).**

మార్చి 17 నుంచి 31 వరకు జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు పార్వతీపురం మన్యం జిల్లాలో 67 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్.ఎన్.తిరుపతి నాయుడు తెలిపారు. గురువారం గుమ్మలక్ష్మీపురం మండలంలో ఆకస్మికంగా పర్యటించిన సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విలేకరులతో మాట్లాడారు. ఈ ఏడాది పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు జిల్లావ్యాప్తంగా 10,455 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల పర్యవేక్షణకు ముగ్గురు ఫ్లయింగ్ స్క్వాడ్లను నియమించినట్లు తెలిపారు. జిల్లాలో మూడు సమస్యాత్మక పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. 22 కస్టోడియన్ కేంద్రాలను కూడా గుర్తించామన్నారు. పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు వందరోజుల ప్రణాళికతో విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక తరగతులు, వారాంతపు పరీక్షలు నిర్వహిస్తున్నమన్నారు. ప్రతి ఆదివారం ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం వరకు గంటల వరకు స్పెషల్ క్లాసులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆరోజు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. మై స్కూల్ మై ఫ్రైడ్ కార్యక్రమంలో భాగంగా 9,10 తరగతుల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే మన్యం జిల్లాను రక్తహీనత రహిత జిల్లాగా మార్చేందుకు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి విద్యార్థికి భవిత కార్డు ఇచ్చామని అన్నారు. విద్యార్థినిలకు నెలకొకసారి, విద్యార్థులకు మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 121 స్కూల్ కాంప్లెక్స్ క్లస్టర్లు ను 75 క్లస్టర్లు గా కుదించడం జరిగిందన్నారు. జిల్లాలో 262 ప్రాథమిక పాఠశాలలను మోడల్ స్కూల్స్ గా చేయడం జరిగింది అన్నారు. ఒకే పాఠశాలలో 60 మంది విద్యార్థులు ఉంటే ఒక్కొక్క క్లాస్ కు ఒక్కొక్క ఉపాధ్యాయుడు ఉంటారని తెలిపారు. ఎక్కువమంది విద్యార్థులు ఉన్నచోట ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వ పాఠశాలలు గా విలీనం చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. అనంతరం ఆయన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు జరుగుతున్న ఫ్రీ ఫైనల్ పరీక్షలను పరిశీలించారు. అనంతరం తాడికొండ, కొత్తగూడ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను, భద్రగిరి బాలికల (పిటిజి) పాఠశాలను సందర్శించారు. అక్కడ పదవ తరగతి బోధిస్తున్న ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో ఎంఇఒలు బి.చంద్రశేఖర్, భీముడు, పీటిజి బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జ్ఞానజ్యోతి శిక్షణలో నేర్చుకున్న అంశాలను చిన్నారులకు నేర్పాలి

### -ఎంఈఓలు సూర్యనారాయణమూర్తి, విజయ్ కుమార్



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:**

జ్ఞాన జ్యోతి శిక్షణలో నేర్చుకున్న అంశాలను చిన్నారులకు బోధించాలని ఎంఈఓలు ఉపాధ్యాయుల సూర్యనారాయణ మూర్తి, ఈపు విజయ్ కుమార్ సూచించారు. జరజాపుపేట ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్తల జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమంలో గురువారం వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినులను ఉద్దేశించి మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని చిన్నారులకు నేర్పించాలని కోరారు. ఏసీడీపీవో తవిటినాయుడు శిక్షణను పర్యవేక్షించారు.

## గ్రూప్-2 పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

### -సందేహాల నివృత్తికి కంట్రోల్‌రూమ్-

### జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్



**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 20 , మేజర్ న్యూస్ :**

ఎపిపిఎస్సి ఆధ్వర్యంలో ఈ నెల 23న జరిగే గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలని, అభ్యర్థుల కోసం జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ ఆదేశించారు. పరీక్షల నిర్వహణపై కోఆర్డినేటింగ్ అధికారులు, లైజనింగ్ అధికారులు, ఛీఫ్ సూపరింటిండెంట్లుతో కలెక్టరేట్ లో గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వివిధ ప్రభుత్వ శాఖలు చేస్తున్న ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు ఎటువంటి లోపాలు లేకుండా పక్కాగా ఏర్పాట్లు చేయాలని, నిబంధనలన్నీ ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఛీఫ్ సూపరింటిండెంట్లదే కీలక పాత్ర అని స్పష్టం చేశారు. 23వ తేదీ ఉదయం 10 నుంచి 12.30 వరకు, మధ్యాహ్నం 3 నుంచి 5.30 వరకు పరీక్ష జరుగుతుందని చెప్పారు. దీనికోసం విజయనగరంలోనే మొత్తం 12 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆరోజు పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని, పటిష్టమైన పోలీసు బందోబస్తు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతీ కేంద్రం వద్దా త్రాగునీరు, మరుగుదొడ్లు, సరైన లైటింగ్ ఉండేటట్టుగా చూడాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకొనే విధంగా ఆర్‌టిసి బస్సులు నడపాలని సూచించారు. అభ్యర్థులు మినహా ఇతరులను ఎట్టి పరిస్థితిలోనూ పరీక్షా కేంద్రాలలోకి అనుమతించకూడదని స్పష్టం చేశారు. చిన్నచిన్న పొరపాట్లు సైతం దొర్లకుండా తగిన ఏర్పాట్లు చేయాలని జెసి ఆదేశించారు. ఎపిపిఎస్‌సి అసిస్టెంట్ సెక్రటరీ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ, అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్‌తోపాటు ఏదైనా ఫొటోతో ఉన్న గుర్తింపుకార్డును తీసుకురావాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అభ్యర్థుల మినహా ఇతర వ్యక్తులు, కెమేరాలకు అనుమతి లేదన్నారు. కంట్రోలు రూమ్ ద్వారా అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేస్తామని చెప్పారు. అభ్యర్థులు ఓఎంఆర్ షీటుపై తప్పనిసరిగా తమ టెక్స్ట్ బుక్‌లెట్ సీరిస్ నమోదు చేసేవిధంగా చూడాలని సూచించారు. పరీక్ష పూర్తయ్యేవరకు అభ్యర్థులను బయటకు పంపించడం జరగదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, లైజనింగ్ అధికారులు, ఛీఫ్ సూపరింటిండెంట్లు, ఎపిపిఎస్‌సి ప్రతినిధులు డి.మల్లిఖార్జునరెడ్డి, డి.నాగభూషణం, టి.నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నరసన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులుగా డొంకాడ.

**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 20, (మేజర్ న్యూస్).**



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం పరిశీలకునిగా అరకు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణను పార్టీ అధిష్టానం నియమించింది.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అధిష్టానం తనకు అప్పజెప్పిన బాధ్యతను నిర్వర్తిస్తానని, నరసన్నపేట నియోజకవర్గంలో ఉత్తరాంధ్రలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాకలపాటి రఘువర్మ విజయానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## రైతులు భూమి ఆధార్‌ఆన్ లైన్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

### - గొలుగొండ వ్యవసాయ అధికారిని సుధారాణి



**గొలుగొండ మండలం ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్**

గొలుగొండ మండలంలో వడపర్తి గ్రామంలో రైతులతో మండల వ్యవసాయఅధికారిణి మీ యొక్క వ్యవసాయ మరియు అనుబంధ శాఖల రాయితీలను ఇతర పథకాల లబ్ధి కొరకు రైతులందరూ మీ యొక్క భూముల యొక్క వివరములు ఆన్లైన్లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయ అధికారిని సుధారాణి రైతులకు తెలిపారు

# పదిలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

## -డిప్యూటీ డీఈఓ కేవీ రమణ




**నెల్లిమర్ల, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:**

పదోతరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించడానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలని డిప్యూటీ డీఈఓ కేవీ రమణ సూచించారు. నెల్లిమర్ల పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. పదోతరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులపై ప్రధానోపాధ్యాయులు ఆనందమూర్తిని ఆరాతీశారు. పరీక్షలకు ఏ మేరకు సన్నద్ధమైందీ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదోతరగతిలో మంచి మార్కులు సాధిస్తేనే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. శతశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలని ఉపాధ్యాయులను, విద్యార్థులను కోరారు.

# స్పీకర్ అయ్యన్నపాత్రుడు ను మర్యాదపూర్వకంగా కలిసిన క్రైమ్ ఎస్పీ ఎల్ మోహన్ రావు.



**నర్సీపట్నం ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్:**

స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ను బుధవారం నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో అనకాపల్లి జిల్లా క్రైమ్ అడిషనల్ ఎస్పీ ఎల్. మోహన్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా జిల్లాలో క్రైమ్ రేటు తగ్గేలా సమర్థమైన చర్యలు తీసుకోవాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచించారు. గంజాయి అక్రమ రవాణా పూర్తిగా నిర్మూలించేందుకు కఠిన చర్యలు చేపట్టాలని, గంజాయి ముఠాలను సమూలంగా నిర్మూలించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.అతివేగంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో అతివేగాన్ని నియంత్రించే చర్యలు తీసుకోవాలని, అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో క్రైమ్ సీఐ అప్పలనాయుడు, టౌన్ సీఐ గోవింద్ రావు పాల్గొన్నారు.

# రైతులు ఆన్ లైన్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

## - ఏ డి ఏ మధుసూదన్ రావు,



**పాచిపెంట, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:**

వ్యవసాయ మరియు అనుబంధ శాఖల రాయితీలను ఇతర పథకాల లబ్ధి కొరకు రైతులందరూ ఆన్లైన్లో తప్పనిసరిగా రైతులు యొక్క వివరాలను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సాలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. మధుసూదన్ రావు సూచించారు. పాచిపెంట మండల వ్యవసాయ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన గ్రామ వ్యవసాయ సహాయకుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతానికి వెబ్ల్యాండ్ లో ఉన్న అందరి రైతులకు విశిష్ట సంఖ్య నమోదును పూర్తి చేయాలని తెలిపారు. ఒకటి లేదా రెండు రోజులలో డి పట్టా మరియు ఆర్వో ఎఫ్ ఆర్ భూములకు కూడా ఆప్షన్ వస్తుంది కాబట్టి గ్రామాలలో రైతులందరికీ విశిష్ట సంఖ్య పొందడం వలన కలుగు ప్రయోజనాలను వివరిస్తూ రైతులు అందరికీ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించారు. పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పంటల భీమా పంట నష్ట పరిహారాలు, పంట రుణాలు, ఎరువులు మరియు విత్తనాలు రాయితీలు పొందుటకు ఈ విశిష్ట సంఖ్య ఉపయోగపడుతుందని కాబట్టి త్వరితగతిన రైతుల రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని తెలిపారు. అలాగే రైతులు వేసిన అన్ని పంటలను ఈ పంట ద్వారా నమోదు చేయాలని ఎరువులు విత్తనాల పంపిణీ విషయమై జాగ్రత్తగా ఉండాలని కార్యాలయాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి కార్పొరేట్ సంస్థల చేయూత:

## - మార్చి 31లోగా పనులు పూర్తి చేయాలి -

## కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్




**శ్రీకాకుళం, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:**

జిల్లాలో మౌలిక సదుపాయాల కల్పనకు కార్పొరేట్ సామాజిక బాధ్యతగా ఆయా సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ముఖ్య ప్రణాళికా విభాగం ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వివిధ పరిశ్రమలు, పలు కార్పొరేట్ యాజమాన్య ప్రతినిధులతో జరిగిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచినీటి వసతి, సోలార్ లైట్ల ఏర్పాటు, పాఠశాలలు, కళాశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం, ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల కల్పన, కిడ్నీ రీసెర్చ్ సెంటర్ కు తోడ్పాటు, పలాసలో డయాలసిస్ యూనిట్ల నిర్వహణ, జిల్లాలో క్రీడా ప్రాంగణాల నిర్మాణం వంటి పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించారు. పనుల అంచనాలను వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మార్చి 31లోగా పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలని, పూర్తయిన పనుల నిర్వహణ బాధ్యతలను స్థానిక సంస్థలు లేదా సంబంధిత ప్రభుత్వ శాఖలు చేపట్టాలని నిర్ణయించారు. జిల్లా అభివృద్ధికి కార్పొరేట్ సంస్థల సహకారాన్ని కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.ఈ సమావేశంలో న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్, అరబిందో ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, మహాదాన్ అగ్రిటెక్ పొన్నాడ, యునైటెడ్ బెవరేజెస్ రణస్థలం, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసిఐసిఐ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు హాజరయ్యారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వి.యస్.యస్.ఎల్ ప్రసన్న, రోడ్లు, భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ జాన్ సుధాకర్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఉమామహేశ్వరరావు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్, కిడ్నీ రీసెర్చ్ సెంటర్ అధికారులు పాల్గొన్నారు.

# నరసన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులుగా డొంకాడ.



**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 20, (మేజర్ న్యూస్).**

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం పరిశీలకునిగా అరకు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణను పార్టీ అధిష్టానం నియమించింది.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అధిష్టానం తనకు అప్పజెప్పిన బాధ్యతను నిర్వర్తిస్తానని, నరసన్నపేట నియోజకవర్గంలో ఉత్తరాంధ్రలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాకలపాటి రఘువర్మ విజయానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

# ఎస్ఈ కార్పొరేషన్ ఇడి గా భాద్యతలు స్వీకరించిన వినాయకం



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:**

ఎస్ఈ కార్పొరేషన్ ఇడిగా కుడిమి వినాయకం బుధవారం పదవీ భాధ్యతలు స్వీకరించి జిల్లా కలెక్టర్ వారికి మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో పలనాడు జిల్లాలో రెవిన్యూ డివిజనల్ అధికారిగా విధులు నిర్వహించారు. ఎస్ఈ కార్పొరేషన్ ఇడి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వారి సూచనలు, సలహాలమేరకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హత కలిగిన ప్రతీ ఒక్క లబ్దిదారినికి అందజేసేలా కృషిచేస్తానన్నారు.

# కులవృత్తుల వారికి మౌలిక సదుపాయాలు కల్పన : ఎమ్మెల్యే శంకర్



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్**

శ్రీకాకుళం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద , రజకులకు ఇచ్చే దో బీలు , ఇచ్చే స్థలాలను గురువారం స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారికి ఉండే మౌలిక సదుపాయాలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రజక వృత్తుల వారికి కేటాయించిన దోబిలకు అలాగే బ్రాహ్మణులకు ఇచ్చే స్థలాలకు రహదారి సౌకర్యాలు కల్పించనున్నామని తెలిపారు. ఈ ప్రాంతంలో పారిశుధ్యం మెరుగుపరచ విధంగా చర్యలు తీసుకుంటామని, సమస్యను గుర్తించి వాటి పరిష్కరించే విధంగా ముందుకు వెళ్తామని అన్ని రకాల సదుపాయాలు వీరికి కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# శ్రీకాకుళం పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:**

శ్రీకాకుళం పట్టణంలో మౌలిక సదుపాయాలు చాలా తక్కువగా ఉన్నాయని అందువల్ల అభివృద్ధి ప్రధాని లక్ష్యంగా పనిచేస్తున్నామని మరింత సర్వాంగ సుందరంగా పట్టణాన్ని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తానని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ తెలిపారు. పట్టణంలోని న్యూ కాలనీ వాసులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యూ కాలనీ వాసులంతా ఎమ్మెల్యేకు సత్కరించారు . ఎంతో ప్రతిష్టాకరమైన జిల్లాకు పేరు తీసుకువచ్చే అరసవెల్లి రథసప్తమి వేడుకలు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించడంలో అత్యంత కీలక పాత్ర పోషించారని ఈ ఉత్సవాలు రాష్ట్ర పండగ జరపడం జిల్లా ప్రజలకు ఎంత గొప్ప విషయం అని న్యూ కాలనీ వాసులు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా, పట్టణం అభివృద్ధి పథలో నడుస్తుందని న్యూ కాలనీవాసులు ప్రశంసించారు ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పట్టణ ప్రజల అభిమానం పట్టణానికి మరింత అభివృద్ధి చేసేందుకు ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని వాటి నియంత్రంచవలసిన అవసరం ఉందని తెలిపారు. న్యూ కాలనీ అంటే పట్టణానికే ఎప్పుడు కొత్తదనంగా ఉండాలని ఆ విధంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు అంతేకాకుండా నిరంతరం ప్రజల సమస్యలు పరిష్కరించడం పట్టణ అభివృద్ధి ప్రత్యేక దృష్టి పెట్టడం తమ ముందు ఉన్న ప్రధాన సమస్యలను వాటిని అధిగమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూ కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ఆటో యూనియన్ నాయకులకు కౌన్సిలింగ్. పోస్టర్లు విడుదల.

## -రోడ్డు భద్రత నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటాం క్రైమ్ ఎస్పీ మోహనరావు.




**నర్సీపట్నం ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్:**

అనకాపల్లి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు సబ్ ఇన్స్పెక్టర్లు లు మరియు అదనపు ఎస్పీ క్రైమ్ మోహనరావు కలిసి నర్సీపట్నం పట్టణ ఆటో యూనియన్ సభ్యులతో పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద కౌన్సెలింగ్ నిర్వహించారు. రోడ్డు భద్రత మరియు ప్రమాదాల నివారణ గురించి అవగాహన కల్పించడం గురించి. ముందు సీట్లలో ప్రయాణికులు ను కూర్చోపెట్టారదని ఓవర్లోడింగ్, అదనపు ప్రయాణికులను తీసుకెళ్లడం, ర్యాష్ డ్రైవింగ్, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్లను ఉపయోగించకూడదని మరియు నిషేధిత ప్రాంతాలలో అక్రమ పార్కింగ్, ప్రయాణికుల నుండి అదనపు మొత్తాన్ని వసూలు చేయడం మరియు డ్రగ్స్ పై అవగాహన గురించి వ్యాప్తి చేయడానికి ఆటోలకు కొన్ని పోస్టర్లను అతికించడం జరిగింది. నిబంధనల తిక్రమించి రోడ్డు భద్రతలను పాటించకపోతే చర్యలు తీసుకుంటామని క్రైమ్ ఎస్పీ మోహన్ రావు తెలిపారు.

# జేసీఐ సేవలు అమోఘం

## - భవిష్యత్‌లో మరిన్ని సేవలు కొనసాగించాలి- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్- యువతను ఉన్నతంగా తీర్చిదిద్దడమే జేసీఐ లక్ష్యం - జేసీఐ వ్యవస్థాపక అధ్యక్షులు జామి భీమశంకర్- ఘనంగా జేసీఐ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం- అధ్యక్షులుగా కూన అనీల్‌కుమార్, కార్యదర్శిగా ఉషారాణి ఎన్నిక




**శ్రీకాకుళం టౌన్, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:**

సమాజ సేవతో పాటు యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ అందిస్తున్న సేవలు అమోఘమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని కృష్ణాపార్కు జంక్షన్లో ఉన్న రోయల్ప్లాజా ఫంక్షన్ హాల్లో జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ శ్రీకాకుళం మెయిన్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం వ్యవస్థాపక అద్యక్షుడు జామి భీమశంకర్ ఆధ్వర్యంలోబుధవారం ఘనంగా జరిగింది. ఛత్రపతి శివాజీ జయంతిని పురష్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ సమాజసేవే పరమావధిగా జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ శ్రీకాకుళం మెయిన్ పనిచేస్తోందనిచెప్పారు. 1986లో ఏర్పడిన జేసీఐ నలభై ఏళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం అభినందనీ యమన్నారు. జేసీఐ వ్యవస్థాపకుడు భీమశంకర్ మాట్లాడుతూ సంస్థ ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటి వరకు చేపట్టిన సేవా కార్యక్రమాలను వివరించారు. మున్ముందు మరింతగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. తాను ఆంధ్రా యూనివర్శిటీ సిండికేట్గా నియామకం కావడానికి జెసీఐయే కారణమన్నారు. తాను అనేక విద్యాసంస్థలను ఏర్పాటు చేసి వాటిని అభివృద్ధి పథంలో నడపగలుగుతున్నానంటే అది జెసీఐ అందించిన విధి నిర్వహణ పట్ల చిత్తశుద్ధి, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సమయపాలన అని పేర్కొన్నారు. జెసీఐ అధ్యక్షులు కూన అనీల్ కుమార్ మాట్లాడుతూ తాను జెసీఐ పట్ల ఎంతో నిబద్ధతతో చేస్తున్న సేవా కార్యక్రమాలను మెచ్చి డాక్టర్ జామి భీమశంకర్ రెండోసారి తనకు అధ్యక్షునిగా ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్లో కూడా కార్యవర్గ సభ్యులందరితో సమన్వయం చేసుకుంటూ జెసీఐ ఏర్పరుచుకున్న లక్ష్యాలను సాధించేలా కృషి చేస్తానని తెలిపారు. జెసీఐలో 127 దేశాలకు చెందిన ప్రతినిధులు సభ్యులుగా ఉన్నారని వివరించారు. జెసీఐ సేవా కార్యక్రమాలతో పాటు యువతతో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారిని వారిని సమాజంలో ఉన్నతంగా తీర్చిదిద్ది వారిని ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడం లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా 100 రోజుల్లో వంద మొక్కలు నాటడం, ఆత్మహత్యల నివారణ, రోడ్డు భద్రతా నియమాలు, రక్తదాన శిబిరాలు, అవయవ దానంపై అవగాహన కార్యక్రమాలకు సంబంధించి తీర్మాణాలు చేస్తూ పోస్టర్లను జెసీఐ ప్రతినిధులు ప్రారంభించారు. అనంతరం జేసీఐ శ్రీకాకుళం నూతన అధ్యక్షునిగా కూన అనిల్ కుమార్, కార్యదర్శిగా తమ్మినేని ఉషా రాణి, కోశాధికారిగా బొడిగి మధు, ఉపాధ్యక్షులుగా జామి హరీష్, వై.హేమంత్, ఆర్.శ్రీనివాసరావు, జె.కళ్యాణి, టి.మణికంఠ, సంయుక్త కార్యదర్శులుగా కె.జయకృష్ణ, ఐ. లావణ్య, సాయికృష్ణ, డైరెక్టర్లుగా జె.కృష్ణకాంత్, స్వాతి, డా.సింధూర, ఎ.సంతోష్, ఎం. పోషక కుమార్, ప్రభాసూర్య, పీఆర్ మార్కెటింగ్ ఆకుల కృష్ణ, పద్మభూషణ్ సాయి, శివతేజ, ట్రైనింగ్ ఏరియా రాజశేఖర్, జె.మనీష్, కల్చరల్ ఏరియా ఆర్. జగదీష్, డి.నరేంద్ర, మెడికల్ ఏరియా కె.కిరణ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్య క్రమంలో జేసీఐ ప్రతినిధులు జోన్ అధ్యక్షులు ఎ.సంతోష్ శివకుమార్, జాతీయ మాజీ కోఆర్డినేటర్ వి పవన్కుమార్, జోన్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, జోన్ కో- ఆర్డినేటర్ బెందాళం వరలక్ష్మీ, శివకుమార్, టీడీపీ నాయకులు అంధవరపు సంతోష్, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు డాక్టర్ బొడ్డేపల్లి సురేష్, నటుకుల మోహన్, జేసీఐ కో లామ్ ప్రెసిడెంట్స్ అర్జున్, ప్రవీణ్, రమ్య, ఉమేష్,శ్రావణ్,రాజగోపాల్, వెంకటరమణ, శ్రీనివాస్, పొన్నాడ రవికుమార్, దూసి సంతోష్, జోన్ ఆఫీసర్స్ దిలీప్, ప్రవీణ్, మణికంఠ, మణిశర్మ, ట్రాఫిక్ జామ్ శ్రీను, శాసపు జోగినాయుడు, గేదెల ఇందిరాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ పనులు శత శాతం పూర్తికావాలి

## -జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్





**పార్వతీపురం, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ :**

జిల్లాలో పల్లె పండుగ కింద మంజూరైన పనులన్ని శత శాతం పూర్తికావాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పల్లె పండుగ పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా పల్లె పండుగ కింద చేపట్టిన పనులన్నీ ఈ నెలాఖరు నాటికి పూర్తిచేయాలని అన్నారు. పూర్తిచేసిన పనులకు ఎప్పటికపుడు బిల్లులు అప్లోడ్ చేయాలని అధికారులకు ఆదేశించారు. మండలాల వారీగా మంజూరైన, పూర్తయిన పనులు, బిల్లులు మంజూరు, పెండింగ్ పనుల గురించి అడిగి తెలుసుకున్న కలెక్టర్ ఎట్టి పరిస్థితిల్లోనూ ఫిబ్రవరి మాసాంతానికి శతశాతం పనులు పూర్తికావాల్సిందేనని కలెక్టర్ తేల్చిచెప్పారు. అనుమతించిన పనులతో పాటు ప్రభుత్వం మంజూరు చేసిన ప్రతి రూపాయి ఖర్చు చేయాల్సిందేనని అన్నారు. గతంలో పనులు చేపట్టేందుకు నిధులు లేవని, ప్రస్తుతం నిధులున్నా పనుల్లో వేగం పెంచడం లేదని కలెక్టర్ తెలిపారు. కురుపాంలో పనులు వేగవంతం కావడం లేదని, దానిపై ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనుమతి మంజూరు చేసినప్పటికీ పనులు ప్రారంభించని గుత్తేదారుని రద్దుచేసి, వేరే గుత్తేదారునితో పనులు చేపట్టాలని కలెక్టర్ వివరించారు.ఫిబ్రవరి మాసాంతంలోగా పనులు పూర్తి చేయాలని, ఇందుకు అవసరమైతే అదనపు పనివారిని ఏర్పాటుచేసుకొని, త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అప్పగించిన లక్ష్యాలపై ఇంజినీర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ప్రతీ రోజూ ప్రగతి ఉండాలని,రోజు వారీ ప్రగతి వివరాలను తమకు సమర్పించాలని అన్నారు. అదే విధంగా పల్లె పండగ కింద చేపట్టిన బీటీ, సీసీ రోడ్లలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని, నాణ్యత లోపం ఉంటే చెల్లింపులు జరగబోవని కలెక్టర్ వివరించారు. ఇప్పటివరకు పూర్తిచేసిన పనులకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ నందు అప్ లోడ్ చేయాలని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె.రామచంద్ర రావు, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి బి.చంద్రశేఖర్, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఒ.ప్రభాకరరావు, పీఆర్, ఐటీడిఏ, పిఐయు ఈఈలు, ఏఈఈలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల కేంద్రంలో విద్యుత్ సరఫరా నిలిపివేత.

### -విద్యుత్ శాఖ ఏఈ రవికుమార్.

**గుమ్మలక్ష్మీపురం. ఫిబ్రవరి 20, (మేజర్ న్యూస్).**

నేడు గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ రవికుమార్ తెలిపారు. శుక్రవారం విద్యుత్ వైర్లు కు అడ్డంగా ఉన్న చెట్లను, కొమ్మలను తొలగిస్తున్న మేరకు విద్యుత్ సరఫరాను నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గ్రహించి ఉదయం 8 గంటలలోపు మంచినీటి బోర్లను వేసుకుని అంతరాయుగం లేకుండా చూసుకోవాలని అన్నారు.

## నర్సీపట్నం బలిఘట్టం స్నాన ఘట్టాలను సందర్శించిన గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్:**

ఫిబ్రవరి 26 మహాశివరాత్రి సందర్భంగా నర్సీపట్నంలో గల బలిఘట్టం ప్రాంతంలోని మహాశివరాత్రి పుణ్య స్నాన ఘట్టాలు మరియు పరిసరాలను స్పీకర్ అయ్యన్నపాత్రుడు సందర్శించారు. 26, 27, 28 తేదీల్లో నర్సీపట్నం పరిసర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు స్నానమాచరించడానికి వచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని, పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని పట్టణ సీఐ గోవిందరావుకు సూచించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మీడియాతో మాట్లాడుతూ, మహాశివరాత్రి హిందువులకు పవిత్రమైన రోజు అని పేర్కొన్నారు. నర్సీపట్నం ఉత్తర వాహినిని "దక్షిణ కాశీ"గా పిలవడం జరుగుతుందని, పూర్వం నుండి పెద్దలు ఇక్కడ స్నానం చేసి, శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుందని తెలిపారు. 2018లో భక్తుల సౌకర్యార్థం స్నాన ఘట్టాలను ఏర్పాటు చేశామని, గంగా హారతిని కూడా ప్రారంభించామని గుర్తు చేశారు. గతంలో లాగే, ఈ ఏడాది కూడా ఫిబ్రవరి 26వ తేదీ సాయంత్రం గంగా హారతి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 27న ఉదయం అన్నపూర్ణ అక్షయపాత్ర ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అలాగే, పాకలపాడు గురువుగారి ఆశ్రమం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తిశ్రద్ధలతో స్నానం చేసి, పరమశివుడి కృపాకటాక్షాలను పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బ్రహ్మ లింగేశ్వర స్వామి స్థల పురాణం వీడియోను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చింతకాయల రాజేష్, తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యదర్శి గవిరెడ్డి వెంకటరమణ, కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు, జనసేన ఇన్‌చార్జ్ రాజన వీర సూర్య చంద్ర లంక ప్రసాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## కోరం లేక జెడ్పీ స్థాయి సంఘ సమావేశం శుక్రవారానికి వాయిదా

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:**

జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు ఫిబ్రవరి 20వ తేదీ గురువారం ఉదయం 10.30 గంటలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరగాల్సి ఉండగా, కోరం లేకపోవడంతో సమావేశం వాయిదా పడింది. ఈ సమావేశం తిరిగి ఫిబ్రవరి 21వ తేదీ శుక్రవారం అదే సమయంలో జరుగుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎల్.ఎన్.వి. శ్రీధర్ రాజా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## రోడ్డు ప్రయాణ భద్రత పైఆటో డ్రైవర్లు తో మీటింగ్ కండక్ట్ చేయడం జరిగింది.

### -గొలుగొండ సబ్ ఇన్స్పెక్టర్ పి రామారావు

**గొలుగొండ మండలం ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్**



గొలుగొండ మండలంలో గొలుగొండ పోలీస్ అధికారి పి రామారావు ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు నివారించుటకు కొన్ని సూచనలు చేసి ఉన్నారు తాగి వాహనం నడపరాదు నిబంధనలు పాటించాలి ట్రాఫిక్ సిగ్నల్ మరియు రోడ్డు గుర్తులు కచ్చితంగా పాటించాలి చిహ్నాలు మరియు లైన్ మార్గదర్శ కాలను గౌరవించాలి అవకాశం మైనంత వరకు ఉన్న అతిక్రమణ మార్గాలను ఉపయోగించాలి సిగ్నల్ లేకుండా ప్రమాదకరంగా ఉన్న రోడ్డు దాటి నడవకుండా ఉండాలి ఓవర్ లోడింగ్ వద్దు అనుమతి మించిన సంఖ్య కంటే ఎక్కువ మంది ఆటోలో తీసుకు వెళ్ళకూడదు ప్రయాణికులకు భద్రతను గుర్తించాలి డ్రైవింగ్ చేస్తున్న సమయంలో సెల్ ఫోన్ ఉపయోగించరాదు ప్రయాణికులకు తో సభ్యత?తో మర్యాదగా వినయంగా మాట్లాడి సరియైన మన్నింపు ఇవ్వాలి ఎమర్జెన్సీ నెంబర్లు కలిగి ఉండాలి పోలీస్ అంబులెన్స్ ఫైర్ స్టేషన్ నెంబర్లు దగ్గరలో ఉంచుకోవాలి చీకటి వేళలో హెడ్లైట్ ఉపయోగించాలి కాస్త వెలుతురు ఉన్న హెడ్లైట్ వల్ల ప్రమాదాల తగ్గుతాయి ఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా ఆటో డ్రైవర్లు తమ ప్రయాణాన్ని సురక్షితంగా కొనసాగించవచ్చు మరియు ఇతరులకు రక్షణతో తోడ్పడవచ్చు అని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి రామారావు తన తోటి సిబ్బందితో కలిసి ఆటో డ్రైవర్లకు ముందస్తురోడ్డు ప్రమాదాలు జరగకుండాజాగ్రత్త చర్యలు గూర్చి సూచనలను తెలిపియున్నారు

## క్షతగాత్రునికి ఆర్థిక సహాయం.

**గాజువాక, ఫిబ్రవరి 20 ,మేజర్ న్యూస్**

పాలిటెక్నిక్ ఆఖరి సంవత్సరం చదువుతున్న అక్కిరెడ్డి పాలెం ప్రాంతానికి చెందిన తలారి సాయి మహర్షి అనే విద్యార్థి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోలుకోలేని స్థితిలో ఉన్నాడు. ఈ విషయం వై ఎస్ అర్ సి పి విశాఖ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బలిరెడ్డి నాగేశ్వరావు దృష్టికి ప్రజా వేగు, అవినీతి వ్యతిరేక వేదిక కన్వీనర్ పట్టా రామ అప్పారావు తీసుకొని వెళ్లారు. తక్షణమే స్పందించిన నాగేశ్వరరావు మహర్షి వైద్య ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూమహర్షి ప్రమాద విషయం వెలుగులోకి తీసుకొచ్చి విరాళాలు సేకరిస్తున్న ప్రజావేగు, అవినీతి వ్యతిరేక వేదిక కన్వీనర్ పట్టా రామ అప్పారావును, సహాయ సహకారాలు అందించిన లయన్స్ క్లబ్ జిల్లా సమన్వయ కర్తలు గుదే సుశీల గజేంద్రరావు, కడిమి హనుమంత రావు, సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మారా మస్తాన్ రెడ్డిని ఆయన అభినందించారు. అనంతరం పట్టా రామ అప్పారావు మాట్లాడుతూ బాధితుని తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉందని విద్యార్థి పరిస్థితి తెలుసుకొని ఆర్థిక సహాయం అందించిన నాగేశ్వరరావుకు అభినందనలు తెలియజేశారు.

## విలేకరిపై దాడి చేసిన వేణుగోపాల్ నాయుడు పై తక్షణమే చర్యలు తీసుకోవాలి





**మునగపాక ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్:**

పార్వతీపురం జిల్లా మక్కువ మండలం ప్రజాశక్తి విలేఖరి మల్వాడ రామారావు పై దాడి చేసి చంపేస్తానని బెదిరించిన టిడిపి నాయకుడు గుల్ల వేణుగోపాల్ నాయుడు పై కఠిన చర్యలు తీసుకోవాలని మునగపాక ప్రెస్ క్లబ్ డిమాండ్ చేసారు. మునగపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో ఎం. ఆదిమహేశ్వరరావుకు,మునగపాక పోలీస్ స్టేషన్లో ఎస్సై పి.ప్రసాదరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మునగపాక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మళ్ల రాము మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుల తప్పొప్పులను ప్రజలకు తెలియజేయడం ప్రజాస్వామ్యంలో పత్రికల ప్రధాన విధి అని,ఈ విధిని నిర్వహిస్తున్న విలేకరిపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్య అని,దీనిని మునగపాక ప్రెస్ క్లబ్ తరపున ఖండిస్తున్నామని పేర్కొన్నారు. టిడిపి నాయకుడు వేణుగోపాల్ నాయుడుపై తక్షణం చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర పత్రిక విలేకరి సబ్బి కృష్ణ,సాక్షి విలేకరి వెలగ జగదీశ్,ప్రజాశక్తి విలేకరి ఆడారి ఆత్మరామ్,జ్యోతి విలేకరి మళ్ల రాము,సూర్య విలేకరి కర్రి భాస్కరరావు,ప్రభన్యూస్ విలేకరి ఆడారి శ్రీనువాసరావు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### -ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్వీ రమణ మూర్తి

### -ఎస్టీయు పోస్ట్ కార్డు ఉద్యమం



**శ్రీకాకుళం ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ ::**

నేడు శ్రీకాకుళంలో దాసరి క్రాంతి భవన్ నందు ఎస్టీయు నాయకులు అత్యవసర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్టీయూ నాయకులు ఎన్నికల ముందు కూటమి నాయకులు అప్పటి ప్రతిపక్ష నేతగా ఇప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపాధ్యాయ,ఉద్యోగ వర్గానికి ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు లేఖలు రాశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శిలు ఎస్వీ రమణ మూర్తి, గురుగుబెల్లి రమణ మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ప్రతిపక్ష నేతగా ఉపాధ్యాయ ఉద్యోగ వర్గానికి అప్పటి ప్రభుత్వంలో తీసుకువచ్చిన పిఆర్సిని ఇది రివర్స్ పిఆర్సి అని ఎక్కడైనా పిఆర్సి లో రివర్స్ ఉంటాయని ఎద్దేవా చేస్తూ అధికారంలోకి వచ్చిన వెంటనే బకాయిలు చెల్లిస్తామని డిఏలు, ఐఆర్ సకాలంలో ఇస్తామని మెరుగైన వేతన సవరణ తెస్తామని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశాలను నిర్వహించి వారి అభిప్రాయాలను గౌరవిస్తామని అప్పట్లో అన్నారని ఇప్పటి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ఇప్పుడున్న సీపీఎస్ పెన్షన్ విధానాన్ని కూడా సమీక్షించి మెరుగైన పెన్షన్ విధానాన్ని తీసుకువస్తామని హామీనిచ్చి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తీరా అధికారంలోకి వచ్చాక ఉద్యోగులు వైపే చూడటం లేదని అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడుస్తున్నా ఉద్యోగులతో సమావేశమే నిర్వహించలేదని పిఆర్సి కోసం వేతన సవరణ చైర్మనే నియమించలేదని ప్రస్తుత ప్రభుత్వ తీరు చూస్తుంటే ఏరు దాటాక తెప్ప తగలేసే చందంగా ఉందని ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేని పక్షాన ప్రభుత్వానికి ఉద్యోగుల ఆగ్రహం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కె. శ్రీనివాసరావు,చింతల రామారావు,బి. శ్రీధర్,జి. శ్రీనివాసరావు, ఎమ్.తేజ, యన్.లక్ష్మణరావు, పి. వసంత్ కుమారి,డీవీఎన్ పట్నాయక్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొని ముఖ్యమంత్రికి లేఖలు రాశారు.

## చికిన్ వినియోగంపై అపోహాలు వద్దు

### -జిల్లాలో బర్ట్ ఫ్లూ వ్యాధి లక్షణాలు లేవు జిల్లా హెూటల్ అసోషియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు



**విజయనగరం టౌన్ , ఫిబ్రవరి20, మేజర్ న్యూస్ :**

జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధి లక్షణాలు లేనని, చికిన్ వినియోగంపై ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని జిల్లా హెరీటల్ అసోషియేషన్ స్పష్టం చేసింది. గురువారం పట్టణంలోని హెూటల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఫుడ్ అధికారి నాగుల్ మీరా పాల్గొని ప్రజలలో ఉన్న అపోహాలను తొలగించేందుకు మీడియా సహకారం కావాలన్నారు. కేవలం రాష్ట్రంలోని రెండు మూడు జిల్లాలలో మాత్రమే లక్షణాలు కనిపించాయని, విజయనగరం జిల్లాలో ఎటువంటి లక్షణాలు లేమన్నారు. ఇక హెంటల్స్ పరంగా తాము నిత్యం దాడులు నిర్వహిస్తున్నామని, ఎవరైనా కల్తీ చేసినట్లు నిరూపితం అయితే కఠినచర్యలు తీసుకుంటానన్నారు. హెరీటల్ అసోషియేషన్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ చికివేపై పుకార్లు రావడంతో హెరీటల్స్ వ్యాపారాలు ఒక్కసారిగా పడిపోయాయన్నారు. చికిన్ను ప్రజలు వినియోగించచ్చని తెలిపారు. మయూరా హెరీటల్ అధినేత, రిటైర్డ్ పశువైద్యాధికారి వై. బాబూరావు మాట్లాడుతూ వ్యాధి లక్షణాలుపై ప్రజలకు అవగాహన ఉండాలన్నారు. ఈవ్యాధి కేవలం వలస పక్షుల వలన మాత్రమే వస్తుందన్నారు. మనుషులకు పెద్ద ప్రమాదం ఉండదన్నారు. అసోషియేషన్ కార్యదర్శి శివకుమార్ ఎర్రిఎన్. మాట్లాడుతూ వ్యాపారులకు కస్టమర్లు ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, చికిన నండే సమయంలో తగిన జాగ్రత్తలను తీసుకోవడం. జరుగుతుందన్నారు. ప్రజలు పుకార్లును నమ్మవద్దని, చికిన్ వినియోగించాలని కోరారు. ఈకార్యక్రమంలో అసోషియేషన్ సభ్యులు నవీన్, శ్రీనివాసరావు(నాడీమెన్), కాళ్ల సునీల్, మహమ్మద్ అకితుల్లా, రోహిత్, ఈశ్వర్, పఠన్, చందు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అసౌకర్యం కలిగించవద్దు. ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.





**జలుమూరు ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్:**

దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వర స్వామి వారి జాతర మహెూత్సవం సందర్భంగా ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూ లైన్లు లో భక్తులకు ప్రసాదం వితరణ,త్రాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు,విద్యుత్ అలంకరణ తదితర అంశాలపై స్థానిక నాయకులు, కార్యకర్తలతో చర్చించడం జరిగింది. ఎన్నికల నియమావళి అమల్లో ఉండడం వలన పూర్తి స్థాయిలో నిధులు సమీకరణ, అధికార యంత్రాంగంతో సమీక్ష నిర్వహించలేకపోయామని అన్నారు. ఈ విషయమై జిల్లా అధికారులతో మాట్లాడి సంబంధిత అధికారులకు మహా శివరాత్రి వేడుకలు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తమన్న గారి సతీష్, ఆలయ ఈవో ప్రభాకర్ రావు, పురోహితుల సంఘం అధ్యక్షులు విఎస్ చలం, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేందర్ నాయుడు, సర్పంచ్ దుంగ స్వామి బాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలమల చంద్రభూషణ్ రావు, ఎక్స్ సర్పంచ్ తర్ర బలరాం, పొన్నాడదాలయ్య తదితరు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి.

### -పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం వినోద్ కుమార్.



**పలాస,ఫిబ్రవరి 20,మేజర్ న్యూస్.**

పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్ షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు యు) రాష్ట్ర కార్యవర్గం ఇచ్చిన పిలుపు మేరకు గురువారం పలాస తాసిల్దార్ కు పిడిఎస్యు ప్రతినిధి బృందం గురువారం వినతి పత్రం అందజేశారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 3,500 కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయాలిని,జీవో నెం.77 ను రద్దు చేయాలన్నారు,తల్లికి వందనం పథకాన్ని తక్షణమే అమలు చేసి, ప్రతి విద్యార్థికి 15 వేలు జమ చేయాలిని,రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల యాభై వేలు ఉద్యోగాలతో పాటు,50 వేలు టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలని,హాస్టల్ విద్యార్థులకు మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచాలని,హాస్టల్స్ లో ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టు లను భర్తీ చేయాలని, శిథిలావస్థలో ఉన్న భవనాలకు మరమ్మతులు వెంటనే చేపట్టి,నూతన భవనాలు నిర్మించాలిని డిమాండ్ చేశారు. యూజీసీ డ్రాఫ్ట్ సవరణ ను కేంద్రం ఉప సంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్,రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు 11కె. వి. భీమిలి టౌన్, భీమిలి రూరల్ పరిధిలో మరమ్మత్తులు కారణంగా విద్యుత్ అంతరాయం

**భీమునిపట్నం,ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ :**

పోలాకి శ్రీనివాసరావు , ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం వారి సూచనల మేరకు తేదీ 21.02.2025 శుక్రవారము నాడు ఉదయం 09.00 నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు 11కేవీ భీమిలి టౌన్, 11కేవీ భీమిలి రూరల్ మరియు 11కేవీ పాలిటెక్నిక్ ఫీడర్ లైన్ లను తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగించుట మరియు ఇతర మరమ్మత్తుల నిమిత్తము బ్యాంక్ కాలనీ, తాతాజీ నగర్, ఎల్లంపేట, మహాలక్ష్మీపురం, దెక్కటీపాలెం, రజలింగంపేట, రేఖవానిపాలెం,రాయపాలెం, మరడపాలెం, ములకుద్దు, స్మిత్ స్ట్రీట్ , జగనన్న కాలనీ, నేరెళ్లవలస, ఎస్. ఓ. ఎస్., భీమిలి టౌన్ ప్రాంతాలలో విద్యుత్ నిలుపుదల చేయబడునని భీమిలి ఎ. ఇ. సకరయ్య ఓ ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులుమాతో సహకరించాలాని కోరారు.

## నరసన్నపేట పట్టణంలోని పురుగుమందులు, ఎరువుల దుకాణాల.అధికారి శుక్రవారం తనిఖీ



**నరసన్నపేట ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్**

నరసన్నపేట పట్టణంలోని పురుగుమందులు, ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి శుక్రవారం తనిఖీ నిర్వహించారు. వెంకటలక్ష్మి పెస్టిసైడ్స్, శ్రీరామ రైతు డిపోలలో ఎరువులు పురుగుమందుల, నిలువలను పరిశీలించి, రికార్డులను సరి చూశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని ఎరువుల దుకాణదారులు, పురుగు మందుల డీలర్లు అందరూ గరిష్ట ధరలకు మించి అమ్మకం చేయరాదని, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి, అదనపు ధరలకు విక్రయించినట్లు సమాచారం అందితే కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఎరువుల అక్రమ కొరత సృష్టించి, రైతులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, విక్రయించిన అన్ని రకాల పురుగుమందులకు ఎరువులకు సరైన రసీదులు రైతులకు అందించాలని విక్రయదారులకు సూచించారు.

## దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న కేఎన్ఆర్



**గాజువాక, ఫిబ్రవరి 20 ,మేజర్ న్యూస్**

విజయవాడ దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయంలో దుర్గాదేవి అమ్మవారిని గాజువాక బిజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు దర్శించుకున్నారు. గురువారం నాడు విజయవాడ ఇంద్రకీలాద్రి పై ఉన్న దుర్గాదేవి అమ్మవారి కరణంరెడ్డి నరసింగరావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ దయ రాష్ట్ర ప్రజలందరి పైన ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు.

## ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీకూటమి అభ్యర్థి రఘువర్మ గెలుపు ఖాయం



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్**

ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ గెలుపు ఖాయమని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పి.ఎం.జె.బాబు గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలలో మొత్తం 4289 ఉపాధ్యాయ ఓటర్లుకు గాను 31 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేవారన్నారు. ప్రతీ మండల కేంద్రంలో ఒకటి, శ్రీకాకుళం పట్టణంలో రెండు కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గంలో 1439 ఓటర్లు, ఆమదాలవలస లో 608, నరసన్నపేటలో 430, టెక్కలిలో 507, ఇచ్ఛాపురంలో 440, పలాసలో 517, పాతపట్నంలో 555, ఎచ్చెర్లలో 333 ఉపాధ్యాయ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. కూటమి అభ్యర్థి గెలుపు కోసం టీడీపీ శ్రేణులు అందరూ కృషి చేయాలని కోరారు.

## నిర్లక్ష్యం చేయడం సరికాదు.



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:-**

మండల కేంద్రంలో ఏకలవ్య పాఠశాల భవనాల నిర్మాణముకు సాగు భూములు ఇచ్చిన భూదాతలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి పి చిన్నస్వామి చెప్పారు. ఉద్యోగాలు కల్పించాలని నిరసిస్తూ భూ దాతలు చేపట్టిన ఆందోళన గురువారం 28వ రోజు చేరుకుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాగు భూములు ఇచ్చిన భూదాతలకు ఉద్యోగాలు కల్పించకుండా వేరేవారికి ఉద్యోగాల్లో నియమించడం సరికాదన్నారు. 28 రోజులు ఆందోళన చేస్తున్న పరిష్కరించకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని, తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పరశురాం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జంగిడి వలస పాఠశాల నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలి. సిపిఎం సర్పంచ్ సునీత.



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి20, మేజర్ న్యూస్:-**

గసభ పంచాయతీ జంగిడి వలస గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనం పనులు వెంటనే ప్రారంభించాలని ఆ పంచాయతీ సిపిఎం సర్పంచ్ పి సునీత డిమాండ్ చేశారు. పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఆ పాఠశాల విద్యార్థులతో సిపిఎం నాయకులు గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో నాడు నేడులో భాగంగా రూ 34 లక్షల నిధులు మంజూరు అయ్యిందని చెప్పారు. జంగిడి వలస పాఠశాల నిర్మాణ పనులు జాంగూడ స్కూల్ కాంప్లెక్స్ తెలుగు టీచర్ కన్యాకుమారికు అప్ప జెప్పారన్నారు. పాఠశాల కమిటీ బ్యాంకు ఖాతాలో డబ్బులు జమై ఉన్న కూడా పనులు జరగడం లేదని మండిపడ్డారు. పాఠశాల కమిటీ తీర్మానాలు చేయకుండా ఇష్టారాజ్యంగా డబ్బులు డ్రా చేసుకుని పనులు పూర్తి చేయడం లేదని ఆరోపించారు.జంగిడి వలస పాఠశాలకు సంబంధించిన ఖర్చు వివరములపై వెంటనే జిల్లా కలెక్టర్, జిల్లా విధ్యా శాఖ అధికారులు విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాల నిర్మాణ పనుల బాధ్యతలను వేరే పాఠశాల పద్యాలు అప్పగించాలని ఆమె కోరారు. పాఠశాల భవనం లేకపోవడంతో ఆరుబయట విద్యా బోధన జరుగుతుందనీ ఆవేదన వ్యక్తంచేశారు.ఈ పాఠశాలలో జంగిడి వలస, అద్రగూడ గ్రామాల విధ్యార్థులు చదువు కుంటున్నారనీ చెప్పారు. వెంటనే నిర్మాణ పనులు మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు.లేకపోతే మండల విధ్యా శాఖ కార్యాలయన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఆ పంచాయితీ వార్డుమెంబర్ పి సత్యనారాయణ, పాఠశాల కమిటీ సభ్యులు ప్రసాద్, గాసీ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలపై ఫ్రంటు సిట్టింగు ప్రయాణికులనుఎక్కించరాదు

**మునగపాక ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్**



మండలంలోని ఆటో యూనియన్ సభ్యులందరితో జిల్లా ఎస్పీ తుహిన్ సునః ఆదేశాల ప్రకారం గురువారం ఎస్సై పి ప్రసాద్ రావు మాట్లాడడం జరిగింది, స్కూలు,కాలేజీ పిల్లలు, ఫ్రంట్ సిట్టింగ్ ,లోను బ్యాక్ సీట్లను కూర్చోబెట్టిదే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం అదేవిధంగా అధికమైన జనాలను ఎక్కించుకొని కొంతమంది ఆటో డ్రైవర్లు తీసుకు వెళు _న్నట్టు వెళ్తున్నారు, దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఇటువంటి చర్యలు పునరాగం కాకుండా చూడాలని లేనిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆటో యూనియన్ సభ్యులకు తెలియజేయడమైనది.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో రఘువర్మ ని గెలిపించండి

### టీ డీ పీ రాష్ట్ర కార్యదర్శి టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు



**కొయ్యూరుఫిబ్రవరి 20, మేజర్ న్యూస్**

మండలం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు ఈనెల 27వ తేదీన జరగబోయే ఎమ్మెల్సీ పోలింగ్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి పాకలపాటి రఘువర్మ ని ఒకటవ ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కొయ్యూరు మండలంలో గల మంప ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ గురుకుల పాఠశాల కొయ్యూరులో ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ వన్, బాయ్స్ టు గవర్నమెంట్ హై స్కూల్ రాజేంద్ర పాలెం లో ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ కస్తూరిబాయ్ గర్ల్స్ కాకరపాడులో గురుకుల కళాశాల అలాగే రావణా పల్లి వైన్ పాకలు గర్ల్స్ స్కూలు పి మాకవరం గర్ల్స్ నడిం పాలెం శరవన్నపాలెం బాయ్స్ స్కూల్స్ టీచర్స్ తో మాట్లాడి పాకలపాటి రఘువర్మ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ ప్రసార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గొలిసింగి సత్యనారాయణ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్రు రామమూర్తి టీ ఎన్ ఎస్ ఎఫ్ మండల అధ్యక్షులు పొటుకూరు సన్యాసిరావు సీనియర్ నాయకుడు వరహాలు బాబు ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కొర్రు పుల్లయ్య ఎక్స్ ఎంపిటిసి కిలే బాలరాజు మొట్టడం శ్రీనివాస్ శోభ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న రఘువర్మ ని అత్యధిక మెజారిటీతో గెలిపించ ప్రార్థన.

### - పాడేరు తెదేపా ఇన్చార్జి గడ్డి ఈశ్వరి.



**కొయ్యూరు :ఫిబ్రవరి 20మేజర్ న్యూస్ :**

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న రఘు వర్మని అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పాడేరు నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే శ్రీమతి గిడ్డి ఈశ్వరి మీడియా సమావేశంలో చెప్పడం జరిగింది.ఈశ్వరి మేడంతో పాటు నియోజకవర్గ మండల ముఖ్య నాయకులతో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పాడేరు నియోజకవర్గ అబ్జర్వర్ రాజమండ్రి నారాయణ, జిసిసి డైరెక్టర్ బొర్ర నాగరాజు, సీనియర్ నాయకులు చల్లంగి లక్ష్మణరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొర్రా విజయ రాణి, పాడేరు ఎంపీపీ, చింతపల్లి మండల అధ్యక్షులు కిలో పూర్ణ చంద్ర రావు, కొయ్యూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు,కేశవజిలగిసపల్లి సర్పంచ్ కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం సర్పంచ్ పిటా సింహాచలం రత్నంపేట మాజీ సర్పంచ్ శంకర్రావు. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్లు లేని, అధికలోడు లారీలపై అధికారులకి ఎందుకంత ప్రేమ?



**మునగపాక ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్**

అ న కా ప ల్లి బైపాస్ నుంచి అచ్యుతాపురం వరకు నంబర్ ప్లేట్లు లేని లారీలు, అధిక లోడు, ఓవర్ స్పీడు, పెద్ద పెద్ద సౌండ్ హారన్ తో రోడ్డుపై ప్రయాణించిన అధికారులకు ఏమి పట్టనట్లు వ్యవహరించడం చర్చనియమ్స్ గా ఉంది, ఆర్టీవో, మైన్స్, ఆర్ అండ్ బి, పోలీసు శాఖ అధికారులు మౌనం వహించడ%శీ% వెనక అంతర్యం ఏమిటో ప్రజలకు అర్థం కావడం లేదు, సుమారు 15 అడుగుల వెడల్పు రోడ్డు గల, ఈ పెద్ద లారీలు ప్రయాణంపై రోడ్డు శిథిలమవడం, ఈ రోడ్డుపై ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులు, ఎడమ చేతి వైపు వేసిన బోర్డర్ పై వెళ్లిన పెద్దపెద్ద సౌండ్లు హారన్ కొడుతూ, ఈ రోడ్డు గుండా చాలామంది మృత్యువాత పడిన, అధికారులకు పట్టించుకోకపోవడం విచారకరమని ప్రజలు వాపోతున్నారు, రోడ్డు భద్రత వారోత్సవాలని అని చెబుతూనే ఈ రోడ్డుపై యాక్సిడెంట్లు, మరియు ట్రాఫిక్ జామ్ తో ప్రజలు అనేక ఇబ్బంది పడుతున్నారు, ఈ పెద్ద లారీలను అనకాపల్లి టు ఎలమంచిలిపై అచ్చుతాపురం పంపించాలని, లేదా అనకాపల్లి టు లంకెలపాలెం అచ్చుతాపురం పంపించాలని ప్రజలు ఎన్నిసార్లు గ్రీవెన్స్, ప్రజావాణిలో, సాక్షాత్తు జిల్లా కలెక్టర్ మునగపాక వచ్చినప్పుడు వినతి పత్రం అందజేసిన పట్టించుకునే నాధుడే కరువయ్యాడు, ఈ లారీలపై అధికారులకు ఎందుకంత ప్రేమ అర్థం కావడం లేదు, ఎంతో మంది ప్రాణాలు పోయినా ఆర్టీవో, ఆర్ అండ్ బి, మైన్స్, పోలీస్ శాఖ అధికారులు దృష్టి సారించి నెంబర్ లేని లారీలను, అధికలోడు, ఓవర్ స్పీడ్ ను నియంత్రంచాలని ప్రజలు కోరుతున్నారు, నెలకు ఒకసారి ఒక లారీకి ఫైన్ విధించిన వారికి భయం లేదంటే దానిపై ఎంత లాభం వస్తుందో అర్థమవుతుంది, లారీ డ్రైవర్లు కూడా నిర్లక్ష్యంగా, ఫోన్లో మాట్లాడుతూ, ఉన్న, ఈ రోడ్డుపైన రోజు ప్రయాణం చేస్తున్న లారీలను అదుపు చేయడంలో అధికారులకు ఉన్న ప్రేమ తెలుస్తుందని, ప్రజల విమర్శిస్తున్నారు, ఇప్పటికైనా అధికారులు మేలుకొని పెద్ద లారీలను ప్రయాణం నిరోధించి, యాక్సిడెంట్లు జరగకుండా చూడవలసిన బాధ్యత ఉన్నత అధికారులేనని అన్నారు

## టీబీ నిర్మూలనకు వంద రోజులు ప్రణాళిక పట్టణాలు గ్రామాలో విస్కృతంగాప్రసారం




**రామభద్రపురం మేజర్ న్యూస్**

క్ష య ం వ్యా ధి నిర్మూలనకు ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక మంచి ఫలితాలు ఇస్తుందని ఈ వ్యాధిపై అవగాహన ప్రజలలో పెంపొందించుకోవడానికి పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా సదస్సులు నిర్వహిస్తున్నారని అన్నారు వ్యాధి లక్షణాలు గుర్తించడం దానికి అందుబాటులో ఉన్న పరీక్షలు నిర్వహించడం ద్వారా టీబీ వ్యాధి నిర్మూ లనపై విష్కృతంగా ప్రసారం చేస్తున్నారు అలాగే బొబ్బిలి రామభద్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లపరిధిలో ఉన్న 42 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో జన భాగి దారి సదస్సులు నిర్వహించి 41324 పైగా ఉలరనబుల్ పాపులేషన్ స్కానింగ్ చేసి పరీక్షలు చేయడం 2209 మందికి డు నాట్ ద్వారా కపపరీక్షలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు అలాగే ఐఎంఏ సంఘాలతో కుదుర్చుకున్న ఒప్పందం ద్వారా వ్యాధ నిర్ధారణకై ప్రైవేట్ ఏక్షర కేంద్రాలు సహకారంతో 1460 మంది జనాభా కు ఉచితంగా చాతి ఎక్స్ పరీక్షలు నిర్వహించడం చేస్తున్నారు అలాగే బొబ్బిలి క్షయవ్యాధి విభాగం పర్యవేక్షరాలు ఆర్ శ్రీదేవి ఆధ్వర్యంలో వచ్చే నెల 17వ తేదీ విస్కృతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు చాలా ప్రాంతాలు టీబీ ప్రసారంలో భాగంగా క్షయ వ్యాధి చికిత్సలు తీసుకుంటున్న వారికి ప్రత్యేక పుడ్డు బిస్కెట్లతో పౌష్టికాహారంఅందిస్తున్నారు అలాగే పాఠశాలలో విద్యార్థులకు క్ష యవ్యాధి గుర్తించడం దానికి అందుబాటులో పరీక్షలు నిర్వహించను వంటి వాటితో పాటు బొబ్బిలి సభ జైల్లో ఖైదీలకు టిబి వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఈ విధంగా క్షయ వ్యాధిని కుకటవేళ్ళతో పెకిలించడానికి టీబీ శాఖ కృత నిత్యంతో ఎన్నో కార్యక్రమాలు రూపొందిస్తుంది

## బోర్డు బంగ్లా స్థలం ప్రభుత్వానిదే :ఎంపీడీవో.

### - నాదే ఆ స్థలం ఇదిగో కోర్టు ఉత్తర్వులు: ముద్దాడ గోవిందరాజులు..- నరసన్నపేటలోని వివాదాస్పద బోర్డు బంగ్లా స్థలం పరిస్థితి.






**నరసన్నపేట ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ :**

నరసన్నపేట మేజర్ పంచాయతీ కార్యాలయానికి సమీపంలోని వివాదాస్పద బోర్డు బంగ్లాస్థలంలో జరుగుతున్న పనులను పోలీసుల సహకారంతో అడ్డుకున్న నరసన్నపేట మండల అభివృద్ధి అధికారి బి. మధుసూదనరావు, వివాదాస్పద స్థలములో పనులు నిర్వహిస్తున్నారని సమాచారం మేరకు, స్థానిక ఎంపీడీవో,పోలీసులు, గ్రామపంచాయతీ సిబ్బంది ఆ ప్రాంతానికి చేరుకొని పనులు నిర్వహించరాదని సూచించారు. స్థలం బోర్డు బంగ్లా స్థలమని, ప్రభుత్వ స్థలంగా గుర్తింపు ఉందని, పాఠశాల అంగన్వాడీ కేంద్రం ఈ ఆవరణలో నిర్వహించే వారిని, రెవెన్యూ అధికారుల సమక్షంలో శనివారం పరిశీలించిన అనంతరము నిర్మాణాలు చేపట్టుకోవచ్చని, కోర్టు ఉత్తర్వులు, ప్రభుత్వ అనుమతుల పేరిట చూపుతున్న పత్రాలలో ఖాళీ స్థలం రిజిస్ట్రేషన్ ఉందని, ఈ స్థలంలో గతం నుండి భవనాల సముదాయం ఉండడం వల్ల, ఈ సమస్య ఏర్పడిందని, తహసిల్దార్ సమక్షంలో రెవెన్యూ సర్వేయర్ ధ్రువీకరణ తరువాత స్థల వివాదం పరిష్కారం అవుతుందని ఈ సందర్భంగా ఎంపీడీవో అన్నారు.:: ఈ స్థలము నాదే : ఆమదాలవలస మండలం ముద్దాడ పేట గ్రామానికి చెందిన ముద్దాడ గోవిందరాజులు, తాను ఈ స్థలాన్ని కొనుగోలు చేశానని, గతంలో నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నిస్తే రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్ అధికారులు అడ్డుకోవడంతో కోర్టు కేసు వేయడం జరిగిందని, కోర్టు ఉత్తర్వులు ప్రస్తుతం తన దగ్గర ఉన్నాయని, నిర్మాణాలు చేపట్టుకోవచ్చునని కోర్టు తీర్పు ఇచ్చిందని, సుడా అనుమతి కూడా నిర్మాణాలకు తీసుకోవడం జరిగిందని, ప్రస్తుతం కోర్టు ఉత్తర్వులు అనుసరించి స్థలాన్ని శు భ్రపరిచేందుకు ప్రయత్నించగా ఎంపీడీవో అడ్డుకుంటున్నారని, తనకు న్యాయం చేయాలని స్థల యజమాని గోవిందరాజులు అన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ తనకు మానసిక క్షోభకు గురి చేస్తున్న అధికారులు, కోర్టు ఉత్తర్వులు సైతం ధిక్కరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## సోషల్ మీడియాలో అసభ్యకరమైన, అనైతిక, విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

### -పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్



**పార్వతీపురం, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ :**

జిల్లాలో సోషల్ మీడియా దుర్వినియోగం, పోస్టులపై పోలీసులు, సైబర్ సెల్ ,సోషల్ మీడియా టిమ్ ద్వారా నిరంతరం ప్రత్యేక నిఘాపెట్టమని జిల్లా ఎస్ పి ఎస్ వి మాధవ్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యువత సోషల్ మీడియాను ఉపయోగించేటప్పుడు జాగ్రత్తగా ఉండవలెనన్నారు.జిల్లా ఎస్పీ వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్, యూట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్) ఇతర సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచేలా అసభ్యకరమైన, అనైతిక, అవమానకర రీతిలో పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్ హెచ్చరించారు.సామాజిక మాధ్యమాల్లో సమాజంలోని ప్రముఖ వ్యక్తులపై, మహిళలపై, పిల్లలపైన, సంస్థలపై గాని హేయమైన, జుగుప్సాకరమైన పదజాలంతో ఫొటోలు/వీడియోలు మార్ఫింగ్, ట్రోలింగ్ చేసినా, వ్యక్తిగత దూషణలు, బెదిరింపులు, కించపరిచే వ్యాఖ్యలు చేస్తే బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇతరుల మనోభావాలు, మానాభిమానులు దెబ్బతినేలాగానీ కుల/మత/రాజకీయ వర్గాల మధ్య విద్వేషాలు రగిల్చేలా, మతపరమైన, సున్నిత అంశాల్లో వదంతులు/అవాస్తవాలు ప్రచారం చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించేలా పోస్టులు పెట్టరాదన్నారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన, హేయమైన, విద్వేషకర పోస్టులు చేసే వారిపై, నిజానిజాలు తెలుసుకోకుండా వివాదాస్పద విషయాలు లేదా తప్పు దారి పట్టించే ఫేక్ న్యూస్ పెట్టినా షేర్ చేసే వారిపై, సంబంధిత గ్రూప్ అడ్మిన్ల పై చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులు పెట్టడానికి ప్రోత్సహించటం, సహకరించటం, కుట్ర చేయటం వంటివి కూడా చట్టరీత్య నేరమని తెలిపారు.సామజిక మాధ్యమాలలో ఒక వ్యక్తిని కించపరచాలని,వ్యక్తిత్వ హననానికి పాల్పడడం కోసం చేసే పోస్టల వలన భాదితులు తీరని మనోవేదనికి గురవుతారని,వాటి పరిణామం వలన కొన్ని సార్లు వారు ప్రాణాలను కూడా కోల్పెయే పరిణామాలు చూస్తున్నామని కావున ఎవరు సామజిక మాధ్యమాల్లో అటువంటి పోస్టులు పెట్టరాదని, గ్రూప్లలో పెట్టేటప్పుడు అడ్మిన్ కూడా దానికి బాధ్యులు అవుతారని అందువల్ల అడ్మిన్లు కూడా జాగ్రత్త వహించాలని సూచించారు.సోషల్ మీడియాలో తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిని పోలీసులు, సైబర్ సెల్ ,సోషల్ మీడియా టిమ్ ద్వారా నిరంతరం గమనిస్తూ ఉంటారని, కావున సోషల్ మీడియాలో పోస్టులు చేసేటప్పుడు జాగ్రత్తగా అప్రమత్తతో వ్యవహరించాలని, ముఖ్యంగా యువత, వారి భవిష్యత్తును అనవసర పోస్టుల ద్వారా బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, ఒకసారి కేసు నమోదు అయితే ఉద్యోగావకాశాలు, పాస్‌పోర్ట్, వీసాల కోసం ఇబ్బందులు ఎదురవుతాయని అదేవిధంగా సమాజంలోని,కుటుంబ సభ్యుల వద్ద అప్రదిష్ట పాలవుతారని జిల్లా ఎస్పీ సూచించారు.

## ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న రఘువర్మ ని అత్యధిక మెజారిటీతో గెలిపించండి

### -పాడేరు తెదేపా ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి.



**కొయ్యూరు :ఫిబ్రవరి 20మేజర్ న్యూస్ :**

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న రఘు వర్మని అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పాడేరు నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే శ్రీమతి గిడ్డి ఈశ్వరి మీడియా సమావేశంలో చెప్పడం జరిగింది. ఈశ్వరి మేడంతో పాటు నియోజకవర్గ మండల ముఖ్య నాయకులతో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పాడేరు నియోజకవర్గ అబ్జర్వర్ రాజమండ్రి నారాయణ, జిసిసి డైరెక్టర్ బొర్ర నాగరాజు, సీనియర్ నాయకులు చల్లంగి లక్ష్మణరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొర్రా విజయ రాణి, పాడేరు ఎంపీపీ, చింతపల్లి మండల అధ్యక్షులు కిలో పూర్ణ చంద్ర రావు, కొయ్యూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు,లకేశవజిలగిసపల్లి సర్పంచ్ కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం సర్పంచ్ పిటా సింహాచలం రత్నంపేట మాజీ సర్పంచ్ శంకర్రావు. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖలో హైకోర్టు బెంచ్

### - 23న ఆరు జిల్లాల న్యాయవాదుల సదస్సు

**విశాఖపట్నం ఫిబ్రవరి 20., మేజర్ న్యూస్ :**

జస్టిస్ ఎట్ డోర్ స్టెప్స్ నినాదంతో విశాఖపట్నంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 23వ తేదీ ఉదయం 10. 30 గంటలకు విశాఖపట్నం జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ నూతన కార్యాలయంలో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ జిల్లాలకు చెందిన న్యాయవాదులతో సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు విశాఖపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు బెవర సత్యనారాయణ గురువారం ఇక్కడ తెలియజేశారు. హైకోర్టు బెంచి ఏర్పాటు డిమాండ్ 1993 నుండి ఉందని ప్రస్తుతం హైకోర్టులో పెండింగ్లో ఉన్న కేసుల్లో 43శాతం ఈ ప్రాంతానికి చెందినవేనని అన్నారు. హైకోర్టుకు విజయవాడ వెళ్లాలంటే 700 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తుందని విశాఖపట్నంలో హైకోర్టు బెంచ్ తో పాటు సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కూడా ఏర్పాటు చేయాలని చెప్పారు. ఆదివారం జరుగు సభలో ఇందుకు సంభందించి కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని తొలి దశలో రాష్ట్రపతి,సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ప్రధానమంత్రి, కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాష్ట్ర గవర్నర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ముఖ్యమంత్రి, రాష్ట్ర న్యాయ శాఖ మంత్రికి వినతి పత్రాలు సమర్పిస్తామని మలిదశలో ప్రజాప్రతినిధుల సహకారంతో కార్యక్రమాలు రూపొందిస్తామని తెలిపారు. ఈ సదస్సుకు న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. హైకోర్టు కోసం అవసరమైతే ఉద్యమ రూపం దాల్చేలా కార్యక్రమం రూపొందిస్తామని బెవర సత్యనారాయణ తెలిపారు.

## అనకాపల్లి నూకంబిక అమ్మవారి మాలలు ప్రారంభం.



**అనకాపల్లి, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:**

పట్టణంలోని శ్రీ నూకంబిక అమ్మవారి మాల ధారాల సంఘం వ్యవస్థాపకులు పొలిమేర శ్రీను ఆధ్వర్యంలో శ్రీ నూకాంబిక అమ్మవారి మాల ధారణ మహోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ నూకంబిక మాలధారుల గురు స్వామి మొదట మాలలు ధరించారు. అర్ధ మండల దీక్ష 21 రోజుల మాల వేసుకునే భక్తులు వచ్చే నెల 9న ఆదివారం మాల వేసుకోవడం జరుగుతుందని, నవరాత్రుల దీక్ష తొమ్మిది రోజులు మాల వేసుకునే భక్తులు వచ్చే నెల 21వ తేది అనగా శుక్రవారం మాల వేసుకోవడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. వచ్చేనెల 25వ తారీఖున మంగళవారం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన, అంగరంగ వైభవంగా అమ్మవారి ఉత్సవమూర్తితో పలు సంస్కృతి కార్యక్రమాలతో ఊరేగింపు నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూరిశెట్టి శ్రీను, బుద్ధ రాజు, మల్ల గణేష్, కొలపర్తి శ్రీను, బుద్ధ చిన్ని, సూరిశెట్టి హృదయ్, అక్షయ్ పవన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖులకు ఆహ్వానం పలికిన జాతర కమిటీ



**చీపురుపల్లి ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్:**

చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి మూడు రోజుల యాత్ర మహోత్సవంలో పాల్గొనాలని జాతర కమిటీ ప్రముఖులకు ఆహ్వానాలు అందజేశారు. మార్చి రెండు నుంచి నాలుగు వరకు జరగనున్న శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి జాతరకు హాజరు కావాలని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు లతో పాటు నెల్లిమర్ల శాసన సభ్యురాలు లోకం మాధవిలను జాతర కమిటీ నిర్వాహకులు ఆహ్వానం పలికారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గవిడి నాగరాజు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు లతో పాటు పలువురు కమిటీ నిర్వాహకులు ఆహ్వాన పత్రాలను అందజేసి మూడు రోజులపాటు జరగనున్న అమ్మవారి జాతరలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.

## ఘనంగా దుర్గా పోలమాంబ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం

### - అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వెలగపూడి



**ఆరిలోవ, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్**

జీవీఎంసీ,10వ వార్డు బి యస్ ఆర్ నగర్ లో వెలసిన శ్రీ దుర్గా పోలమాంబ అమ్మవారి ఆలయ 7వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కమిటీ ఆహ్వానం మేరకు విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయనతోపాటు రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్, మద్దిల రాజశేఖర్, గాడి సత్యం, గాడు అప్పలనాయుడు, కేతా సత్యనారాయణ, బలగ సుధాకర్, మాణిక్యలరావు, కిల్లంపల్లి రమణి. కొండమ్మ, వి యస్ మూర్తి, మామిడి మోహన్, వెంకటరావు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులు ఒమ్మి పోలరావు, అధ్యక్షులు కె. రామచంద్రరావు, కార్యదర్శి పి. శ్రీను, వైస్ ప్రెసిడెంట్ ఎం. జనార్ధనరావు, కోశాధికారి యన్. వెంకటరమణ,ఆర్గనైజింగ్ సెక్రటరీ వి పైడిరాజు వి ముత్తురాజు, పి కనకరాజు ఎన్నుకున్నారు. ఎమ్మెల్యే సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## వెల్లంకి గృహ నిర్మాణాలు పరిశీలించిన ఎంపీడీవో జానకి



**ఆనందపురం ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్**

ఆనందపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి .జానకి గురువారం వెల్లంకి గ్రామంలో గృహ నిర్మాణాలు పరిశీలన చేశారు. మండలంలో మంజూరు చేయబడిన 2684 గృహాలలో 1219 ఇల్లు నిర్మాణం పూర్తి చేశారని మిగిలిన లబ్ధిదారులందరూ నిర్మాణ దశలను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ సహాయకులు ఫిబ్రవరి 25,2025 లోగా స్టేజ్ అప్డేషన్స్ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎంపీడీవో తో పాటు పిఓపిఆర్డి సత్యనారాయణ గృహ నిర్మాణ యజమానులు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ విశ్రాంతి ఉద్యోగుల పెన్షన్ సవరణలు చేపట్టాలి

### - ఏఐబిడిపిఎ అసిస్టెంట్ సర్కిల్ సెక్రెటరీ జిఎస్ఎన్ రాజు డిమాండ్




**ఆరిలోవ, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్**

బిఎస్ఎన్ఎల్ విశ్రాంతి ఉద్యోగుల మూడో వేతన సవరణ తక్షణమే ప్రకటించాలని, పెన్షన్ విజన్లతో పాటు 42, 62 సేవలను అందు.బాటులోకి తీసుకు రావాలని బిఎస్ఎన్ఎల్ ఏఐబిడిపిఎ అసిస్టెంట్ నర్సల్ కార్యదర్శి జిఎస్ఎన్ రాజు డిమాండ్ చేసారు. విశాలాక్షి నగర్, వి. జయ జ్యోతి ఆర్కేడ్ అపార్టుమెంట్ ప్రాంగణంలో గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు 2017 జనవరి నుంచి 16 శాతం ఫిట్మెంట్ తో వేతన సవరణ జరగాల్సి ఉన్నా ప్రభత్వం పట్టించుకోవడం లే దని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు పదేళ్ళకోసారి వేతన సవరణ జరిగాల్సి ఉన్నా 17 ఎక్కుగా పట్టించుకో వడం లేదన్నారు. పెన్షనర్లకు పెన్షన్ రివిజన్ అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంమన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అం చేందుకు అనువైన పరిస్థితులున్నా 46. జి సేవలు బిఎస్ఎన్ఎల్ సంస్థ వినియోగదారులకు విస్తరించకుండా సంస్థను నిర్వీర్యం చేస్తున్నా రని విమర్శించారు. గత ఎనిమిదేళ్ళ నుంచి పెన్షన్ రివిజన్ జరగక పోవడానికి కేంద్ర ప్రభుత్వ విధానాలే కారణమని, దానికి తోడు కోర్టు లో కేసులు సాళ్లుగా చూపించి, పెన్షన్ సవరణను నిరాకరిస్తుందన్నారు. పెన్షన్ సవరణ జరగక పోవడంతో పెన్షనర్లుపై ఆధారపడ్డ లక్షలా ది మంది కుటుంబాలు బాధపడుతున్నారని పేర్కొన్నారు. విజటిడిపి జిల్లా అధ్యక్షులు గోవిందరావు మాట్లాడుతూ జీవిఎస్ఎల్ విశ్రాంట్. ఉద్యోగులకు సిజిహెచ్ఎస్ నుంచి క్యాషెన్ ట్రీట్మెంట్ కు అనుమతించాలన్నారు. పాత పెన్షన్ స్కీట్ను పునఃప్రారంభించాలని డిమాండ్ చే సారు. పెన్షపర్ల మరణం తరువాత కుటుంబ పెన్షన్ 10 ఏళు ళ్ళ పూర్తి పెన్షన్ ఉండాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకు లు జి.ఎఫ్. ఫ్రాన్సిస్, పి.వి.రమణ, ఎఎస్. హమమంతురావు కె.రామాంజనేయులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా ముద్దాయి అరెస్టు వివరాలు వెల్లడించిన సిఐ కె నారాయణ రావు

**రామభద్రపురం. మేజర్న్యూస్**

రామభద్రపురం 2019 ఐషర్ వ్యాను లో గంజాయి అక్రమ రవాణా చేస్తూ పరారైన ముద్దాయి డ్రైవర్ కిలో చిరంజీవి స్థానిక బైపాస్ రోడ్ లో పోలీసులకు పట్టుబడ్డారు సిఐకే నారాయణరావు ఎస్సై వెలమల ప్రసాదరావు ముద్దాయిని అదుపులో తీసుకుని అరెస్ట్ చేశారు సీఐకే నారాయణరావు విలేకరుల సమావేశంలో వెల్లడించిన వివరాల ప్రకారం ముందస్తు సమాచారం మేరకు మండలం లో కొట్టిక్కి పెట్రోల్ బంకు సమీపంలో కాకర్లవలస జంక్షన్ వద్ద సాలూరు మీదగా రామభద్రపురం వైపు వస్తున్న గంజాయితో ఉన్న వ్యాను 2019 జూన్ 17వ తేదీన స్థానిక పోలీసులకు పట్టుబడిన సంఘటన జరిగింది అప్పట్లో అల్లూరు సీతారామరాజు జిల్లా పెద్ద బూరుగు మండలం తామర వీధి గ్రామాల నుంచి 266కిలోల గంజాయి ఐషర్ వ్యాన్ తో అక్రమంగా తరలిస్తుండగా కొట్టెక్కి పెట్రోల్ బంకు సమీపంలో పట్టుబడినది తమకు వచ్చిన పక్కా సమాచారం మేరకు ఎస్సై బి లక్ష్మణరావు తమ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు పట్టుబడిన వ్యానును స్వాధీనం చేసుకుని డ్రైవర్ పరారీ అవ్వగా క్లీనర్ వెల్లంగి రమేష్ కుమార్ ను అదుపులో తీసుకుని కేసు నమోదు చేశారు దర్యాప్తులో భాగంగా అల్లూరి సీతారామ జిల్లా ఉకంపేట మండలం పుట్టు గ్రామానికి చెందిన చిరంజీవి పెదబురుగు నుంచి అరుకు మీదగా సాలూరు అక్క నుంచి వయా రామభద్రపురం మీదగా విశాఖపట్నం కూలి కోసం అక్రమంగా తరలిస్తున్నారు పోలీసులు వాహనలు తనిఖీల్లో వ్యాను వదిలేసి పరారయ్యారు రామభద్రపురం బైపాస్ రోడ్డులో ముద్దాయి సంచరిస్తున్నాడని సమాచారం మేరకు గురువారం పోలీసులు ముద్దాయిని అదుపులో తీసుకుని అరెస్ట్ చేసి రిమాండ్ పంపించారు

## చట్టాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి: రేబాక మధుబాబు.



**కే కోటపాడు ఫిబ్రవరి 20 (మేజర్ న్యూస్)**

అనకాపల్లి జిల్లా, కే కోటపాడు మండల కేంద్రానికి విచ్చేసిన అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కలిసిన జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ రేబాక మధుబాబు, కే కోటపాడు సర్పంచ్ ఎర్రం శెట్టి భవానిగురయ్య, రిపబ్లిక్న్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా ఇన్చార్జ్ మల్లవరపు లోవచంద్ కలిసి నియోజకవర్గ ఎస్సీ ఎస్టీ కేసులపై మరియు చట్టాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహన కల్పించాలని, యువతలో మరి ముఖ్యంగా చట్టాలపై అవగాహన తీసుకురావాలని కులాంతర ప్రోత్సహించే విధంగా ప్రజల్లో అవగాహన తీసుకురావాలని కోరారు. అనంతరం ఎస్పీ ని సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ ఇన్చార్జ్ అప్పారావు, జై బీమ్ సేన సేవా సంఘం లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ జే మహేశ్వరరావు, మాడుగుల జై భీమ్సే కన్వీనర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## విశాఖపట్నంలో హైకోర్టు బెంచ్ కోరుతూ 23న ఆరు జిల్లాల న్యాయవాదుల సదస్సు

**విశాఖపట్నం ఫిబ్రవరి 20.మేజర్ న్యూస్ :**



జస్టిస్ ఎట్ డోర్ స్టెప్స్ నినాదంతో విశాఖపట్నంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 23వ తేదీ ఉదయం 10. 30 గంటలకు విశాఖపట్నం జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ నూతన కార్యాలయంలో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ జిల్లాలకు చెందిన న్యాయవాదులతో సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు విశాఖపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు బెవర సత్యనారాయణ గురువారం ఇక్కడ తెలియజేశారు. హైకోర్టు బెంచి ఏర్పాటు డిమాండ్ 1993 నుండి ఉందని ప్రస్తుతం హైకోర్టులో పెండింగ్లో ఉన్న కేసుల్లో 43శాతం ఈ ప్రాంతానికి చెందినవేనని అన్నారు. హైకోర్టుకు విజయవాడ వెళ్లాలంటే 700 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తుందని విశాఖపట్నంలో హైకోర్టు బెంచ్ తో పాటు సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కూడా ఏర్పాటు చేయాలని చెప్పారు. ఆదివారం జరుగు సభలో ఇందుకు సంభందించి కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని తొలి దశలో రాష్ట్రపతి,సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ప్రధానమంత్రి, కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాష్ట్ర గవర్నర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ముఖ్యమంత్రి, రాష్ట్ర న్యాయ శాఖ మంత్రికి వినతి పత్రాలు సమర్పిస్తామని మలిదశలో ప్రజాప్రతినిధుల సహకారంతో కార్యక్రమాలు రూపొందిస్తామని తెలిపారు. ఈ సదస్సుకు న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. హైకోర్టు కోసం అవసరమైతే ఉద్యమ రూపం దాల్చేలా కార్యక్రమం రూపొందిస్తామని బెవర సత్యనారాయణ తెలిపారు.

## వాసుపల్లి ని కలిసిన "మక్సుద్ అహ్మద్"

### - కక్ష రాజకీయాలు కాదు..ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి!



**వాసుపలి మేజర్ న్యూస్ :**

ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ జహీర్ అహ్మద్ కుమారుడు మక్సుద్ అహ్మద్ వైయస్సార్సీపి జిల్లా సెక్రెటరీగా నియమితులైన సందర్భంగా దక్షణ నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఉదయం ఆసీలమెట్ట కార్యాలయంలో వాసుపల్లి ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి సరికొత్తగా మంచి వ్యక్తులను వైఎస్ఆర్సిపి పార్టీకి కృషిచేస్తున్న నేతలను ఎంపిక చేసి వారికి పార్టీ సముచిత స్థానం కల్పించడం ఆనందదాయకమన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏ వర్గానికి కూడా ఇప్పటివరకు న్యాయం చేయలేకపోగా, వారి ఇచ్చిన సూపర్ సిక్స్ లాంటి ఒక్క హామీ కూడా అమలు చేయలేకపోయారన్నారు. పైగా జగన్మోహన్ రెడ్డి పేదలకి, మధ్యతరగతి ప్రజలందరికీ అనేక సంక్షేమ పథకాల అందించి, విద్యా వైద్యానికి పెద్దపీట వేస్తూ అనేక ఆసుపత్రి నిర్మాణాలు యూనివర్సిటీలు నెలకొల్పారన్నారు. వాటన్నిటిని తుంగలో తొక్కుతూ ప్రజలను పక్కదోవ పట్టించేందుకు కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఆయన ఎంతో దృఢ సంకల్పంతో ఉన్నారని, గతంలో చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ సరికొత్తగా పార్టీని ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు. ప్రజలకు సేవ చేసే డాక్టర్ జహీర్ అహ్మద్ లాంటి మంచి వ్యక్తులతో పార్టీకి పూర్వవైభం వస్తుందని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, 42 వార్డ్ అధ్యక్షులు భీశెట్టి ప్రసాద్, సాగర్, అజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు

## నేడు కొత్తకోటలో పవర్ కట్

**రావికమతం ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్:**



మండలంలో కొత్తకోటలో శుక్రవారం పాక్షికంగా విద్యుత్ సరఫరా కు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ నర్సీపట్నం డివిజన్ ఇ ఇ రామకృష్ణారావు మండల అసిస్టెంట్ ఇంజనీర్ నందన్ తెలిపారు. దొండపూడి 11కే వీ విద్యుత్ లైన్ విభజన కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు. ఈ కారణంగా సబ్ స్టేషన్ పరిధిలో అర్జాపురం దొండపూడి,మర్రివలస, జెడ్ కొత్తపట్నం తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఈ అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని కోరారు

## జాతర ఏర్పాట్లు పరిశీలన - సమీక్షించిన టీడీపీ నాయకులు



**చీపురుపల్లి ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్:**

శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి 27వ జాతర మహోత్సవ ఏర్పాట్లను గురువారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు పరిశీలించి అనంతరం కమిటీ సభ్యులు, పార్టీ నాయకులతో సమీక్షించారు. మార్చి రెండు నుంచి నాలుగు వరకు మూడు రోజులు పాటు జరగనున్న జాతర ఉత్సవాల్లో భక్తులకు ఎక్కడా అసౌకర్యం లేకుండా చూడాలన్నారు. భక్తుల కోసం త్రాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలను అందుబాటులో ఉంచాలన్నారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. జాతర సందర్భంగా విద్యుత్ అంతరాయం తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల రాకపోకలతో రద్దీగా ఉండే రహదారిలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ లు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రౌతు కామనాయుడు, ఆలయ కమిటీ నిర్వాహకులు గవిడి నాగరాజు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విసనగిరి శ్రీనివాసరావు, దన్నాన రామచంద్రుడు, సబ్బి సోనియా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లమ్మతల్లి పండుగ

**-మేళ తాళాలతో ఊరేగింపుగా తరలివెళ్లి మొక్కులు చెల్లింపులు**

**-కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న రౌతు వారి కుటుంబీకులు**



**గరుగుబిల్లి , ఫిబ్రవరి 20 , మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలో గురువారం ఎల్లమ్మ తల్లి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఎల్లమ్మ తల్లి పండుగ ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి ఘటాలను మేళతాళాలతో ఊరేగింపుగా అమ్మ వారి గుడి వరకు తరలి వెళ్లారు. అనంతరం ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లిం చుకున్నారు. ప్రతి సంవత్సరం రౌతు వారి కుటుంబీకులు ఎల్లమ్మ తల్లి పండుగను ఆనవాయితీగా నిర్వహించు కుంటున్నారు.

## టిడిపి కూటమి ఓట్లు ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ కే : టీడీపీ



**చీపురుపల్లి ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్:**

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థిగా పాకలపాటి రఘువర్మ ని ఎన్డీయే కూటమి పార్టీల బలపరిచిన సందర్భంగా ఆయన గెలుపు కోసం సమిష్టిగా కృషి చెయ్యాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు పిలుపునిచ్చారు. శాసనసభ్యులు కిమిడి కళావెంకటరావు ఆదేశాల మేరకు చీపురుపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాలుగు మండలాల టిడిపి కూటమి నాయకులతో సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా రామ మల్లిక్ నాయుడు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ ని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. చీపురుపల్లి నియోజకవర్గంలో గల పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులను కలిసి వారి ఓటును అభ్యర్దించాలని టిడిపి కూటమి శ్రేణులకు పిలుపునిచ్చారు. పాకలపాటి రఘువర్మ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.నియోజకవర్గం పరిధిలో ఓటర్లుగా నమోదు కాబడిన ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులను కలిసి పాకలపాటి రఘువర్మ యొక్క వ్యక్తిత్వం, మన రాష్ట్ర శ్రేయస్సు కోసం ఆయన చేసిన కృషిని తెలియజేయాలని, అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో ఉన్న ఉపాధ్యాయులను కలిసి ఫిబ్రవరి 27న జరిగే ఎన్నికల పోలింగ్ లో పాకలపాటి రఘువర్మ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేయాలని తెలిపారు. సమావేశంలో చీపురుపల్లి నియోజకవర్గంలో గ్రామ, మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, ఎంపిటిసి, సర్పంచ్ లు, పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## అవాంచనీయ సంఘటనలు తావ్వి కూడదు.అరకు సీఐ హిమగిరి

**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:-**

మహాశివ రాత్రి ఉత్సవాల నేసథ్యంలో అవాంచనీయ సంఘటలకు తావ్వికుండా కమిటీ సభ్యులు తోడ్పాటునివ్వాలని అరకు సీఐ హిమగిరి స్పష్టం చేశారు. మండలంలోని కురిడి పంచాయతీ కేంద్రాంగా శ్రీశ్రీశ్రీ బ్రమరాంభ సహిత మల్లికార్జున స్వామి దేవస్థానంలో జరిగే మహాశివ రాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యులతోపాటు గ్రామస్థులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉత్సవాల నేపథ్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో బాధ్యత మెలిగి ఘనంగా నిర్వహించాలన్నారు. మహోత్సవాల్లో అశ్లీల ప్రదర్శన విరుద్ధమని, ఉత్సవాల్లో అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకుంటే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆలయ కమిటీ సభ్యులు సత్యనారయణ, ఎరుకులనాయుడు, లక్ష్మణ్, నందీశ్వరరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన జ్యోతి శిక్షణను అంగన్వాడీలు సద్వినియోగం చేసుకోవాలి

**-కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణకుమారి-**

**జ్ఞానజ్యోతిలో నేర్చుకున్న అంశాలను చిన్నారులకు నేర్పించాలి-**

**హైస్కూల్ హెచ్ఎం ఎస్ ఎల్ పాత్రుడు,ఎంఈఓ 2 కె కొండలరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి.**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:**

జ్ఞాన జ్యోతి శిక్షణా కార్య క్రమంను అంగన్వాడీ వర్కర్లు సద్వినియోగం చేసుకోవాలని కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణకుమారి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీ య విద్యా విధానం 2020లో భాగంగా అంగన్వాడి వర్కర్లకు నిర్వహిస్తున్న జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమంలో గురువారం పాల్గొన్న పి వో సుగుణకుమారి మాట్లాడారు. ఈసందర్భంగా సూక్ష్మ కండరాలు, స్థూల కండరాలు,అభివృదికి సంబందించిన కృత్యాలు తయారు చేసే విధానంను పరిశీలించారు. అనంతరం పి వో మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా బాల్య సంరక్షణ విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈశిక్షణా కార్యక్రమం ద్వారా అంగన్వాడీ వర్కర్ల సామర్థ్యాన్ని పెంచడమే లక్ష్యమన్నారు. అదేవిధంగా మూడు నుంచి 8 సంవత్సరాల వయస్సు లోపు పిల్లల యొక్క శారీరక మాన సిక మేధోభివృద్ధికి కృషిలో భాగంగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. ఈకార్య క్రమంలో మండల విద్యా శాఖ అధి కారి 2 కె కొండలరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి, డి ఆర్ పి లు పి వెంకటనాయుడు, వి ధను%శీ%జ యనాయుడు, సి.ఆర్.పి బోను రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా ముద్దాయి అరెస్టు వివరాలు వెల్లడించిన సిఐ కె నారాయణ రావు



**రామభద్రపురం. మేజర్న్యూస్**

రామభద్రపురం 2019 ఐషర్ వ్యాను లో గంజాయి అక్రమ రవాణా చేస్తూ పరారైన ముద్దాయి డ్రైవర్ కిలో చిరంజీవి స్థానిక బైపాస్ రోడ్ లో పోలీసులకు పట్టుబడ్డారు సిఐకే నారాయణరావు ఎస్సై వెలమల ప్రసాదరావు ముద్దాయిని అదుపులో తీసుకుని అరెస్ట్ చేశారు సీఐకే నారాయణరావు విలేకరుల సమావేశంలో వెల్లడించిన వివరాల ప్రకారం ముందస్తు సమాచారం మేరకు మండలం లో కొట్టిక్కి పెట్రోల్ బంకు సమీపంలో కాకర్లవలస జంక్షన్ వద్ద సాలూరు మీదగా రామభద్రపురం వైపు వస్తున్న గంజాయితో ఉన్న వ్యాను 2019 జూన్ 17వ తేదీన స్థానిక పోలీసులకు పట్టుబడిన సంఘటన జరిగింది అప్పట్లో అల్లూరు సీతారామరాజు జిల్లా పెద్ద బూరుగు మండలం తామర వీధి గ్రామాల నుంచి 266కిలోల గంజాయి ఐషర్ వ్యాన్ తో అక్రమంగా తరలిస్తుండగా కొట్టెక్కి పెట్రోల్ బంకు సమీపంలో పట్టుబడినది తమకు వచ్చిన పక్కా సమాచారం మేరకు ఎస్సై బి లక్ష్మణరావు తమ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు పట్టుబడిన వ్యానును స్వాధీనం చేసుకుని డ్రైవర్ పరారీ అవ్వగా క్లీనర్ వెల్లంగి రమేష్ కుమార్ ను అదుపులో తీసుకుని కేసు నమోదు చేశారు దర్యాప్తులో భాగంగా అల్లూరి సీతారామ జిల్లా ఉకంపేట మండలం పుట్టు గ్రామానికి చెందిన చిరంజీవి పెదబురుగు నుంచి అరుకు మీదగా సాలూరు అక్క నుంచి వయా రామభద్రపురం మీదగా విశాఖపట్నం కూలి కోసం అక్రమంగా తరలిస్తున్నారు పోలీసులు వాహనలు తనిఖీల్లో వ్యాను వదిలేసి పరారయ్యారు రామభద్రపురం బైపాస్ రోడ్డులో ముద్దాయి సంచరిస్తున్నాడని సమాచారం మేరకు గురువారం పోలీసులు ముద్దాయిని అదుపులో తీసుకుని అరెస్ట్ చేసి రిమాండ్ పంపించారు

## ఆవు పొట్టలో నుంచి 50 కేజీల ప్లాస్టిక్ తొలగింపు



**ఆనందపురం ఫిబ్రవరి 20 మేజన్ న్యూస్**

ఆనందపురం మండలం, పశువైద్యాశాలలో గురువారం నిర్వహించిన ఆపరేషన్ లో ఆవు కడుపులోనుంచి 50 కేజీల వరకు ప్లాస్టిక్ ను తొలగించామని పశువైద్యాధికారులు తెలిపారు. వేములవలస రైతు కోరాడ నాయుడుబాబు వారి ఆవు 5 రోజుల నుండి తిండి తినడం లేదని కింద పడుకోవడానికి ఇబ్బంది పడుతుందని కడుపు నొప్పితో బాధపడుతుందని పశువైద్యున్నీ రైతు సంప్రదించడం తో డాక్టర్ అనిల్ కుమార్ ద పరీక్షించి రూమేనటమే అనే ఆపరేషన్ చేయగా పొట్టలోనుంచి 50 కేజీల వరకు ప్లాస్టిక్ కవర్లు తాళ్లు తీశారు. ప్లాస్టిక్ వలన మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయని డాక్టర్ అనిల్ కుమార్ చెప్పారు. ఈ ఆపరేషన్లో పశువైద్య అధికారి డాక్టర్ పి.అనిల్ కుమార్ పశువైద్య సిబ్బంది సుజాత, దుర్గ లక్ష్మి ,రమణ ,సంతోష్ ,సాగర్, సుబ్రహ్మణ్యం, నర్సింగ్ పాల్గొన్నారు.

## ఏడుగురు పేకాట రాయులు అరెస్టు



**రామభద్రపురం మేజర్ న్యూస్**

మండల పరిధిలో కొత్తరేగ గ్రామంలో చొక్కాపు సరోజనమ్మ పశు వులసాలశాలలో పేకాట ఆడుతుండగా ఏడుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై వెలమల ప్రసాదరావు తెలిపారు వారి వద్ద నుంచి 7020రూపాయలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు ఈ దాడుల్లో కానిస్టేబుల్ బాలి విశ్వేశ్వరరావు విష్ణు సిబ్బంది పాల్గొన్నారు

## విద్యార్థుల కు మండలస్థాయి పోటీలు ఎం ఈ వో కే.నరేష్





**నక్కపలి ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:**

హెటిరో సంస్థ ప్రతినిధులు ఈహెచ్. ఎస్. ఏ వి. పి కుల్లాయ్ రెడ్డి.,అకౌంట్స్ జి.ఎమ్. ఎమ్.సుబ్బారెడ్డి సంస్థ ప్రతినిధుల ఆధ్వర్యంలో మండలంలో పలు ఉన్నత పాఠశాల ల విద్యార్థుల కు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. మార్చి 3 న జాతీయ రక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బాలికోన్నతపాఠశాల వేదికగా నిర్వహించిన ఈ పోటీలకు పలు పాఠశాలలనుండి అనూహ్యస్పందన లభించింది.స్థానిక మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ పర్యవేక్షణ లో నిర్వహించిన ఈ పోటీల్లో సీనియర్స్ , జూనియర్స్ విభాగాల్లో 60 మంది విద్యార్థులు హాజరయ్యారు.సీనియర్స్ వ్యాసరచన పోటీల్లో గృహోపకరణాల వినియోగంలో భద్రతా ప్రమాణాలు అనే అంశంపై, చిత్రలేఖనంలో రహదారి భద్రత అనే అంశంపై ఈ పోటీలను నిర్వహించారు.విభాగాలవారీగా గెలుపొందిన విద్యార్థుల కు ప్రధమ, ద్వితీయ ,తృతీయ స్థానాలవారికి ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు హెటిరో ప్రతినిధులు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్.ఈ.వో. నరేష్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ మండలంలో పాఠశాలల విద్యార్థుల కు, హెట్రో ఒక వరం అని అందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఇటీవలే పదవతరగతి విద్యార్థుల కు హెటిరో సంస్థ స్టడీ మెటీరియల్ ను అందజేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.పాఠశాల హెచ్. ఎమ్. సుందరరావు మాట్లాడుతూ హెటిరో సంస్థ వారు నిర్వహించే ఈ మండలస్థాయి పోటీలకు బాలికోన్నతపాఠశాల పాఠశాల వేదికకావడం ఒక అదృష్టంగా భావించారు వారుచేస్తున్న సేవలు వెలకట్టలేనివని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో హెటిరో సిబ్బంది చింతల శ్రీనివాసరావు తెలుగు ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, నీలకంఠకుమార్, గుణావతి, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ నిర్వాసితులు సమస్యలు పరిష్కారం చేయాలి



**నక్కపల్లి ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:**

వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ లో భాగంగా ఏర్పాటు చేయబోయే పరిశ్రమలు, రోడ్డు కొరకు సేకరిస్తున్న భూములు, ఇల్లు కోల్పోతున్న వారు కి పెద్ద బోదుగల్లం లో ఇవ్వ బోతున్న ఇల్లు స్థలాల లే అవుట్ పరిశీలించడానికి వచ్చిన అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణణ్ కి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, వైయస్సార్ సిపి రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ,డి ఎల్ పురం మాజీ ఎంపీటీసీ గింజాల వెంకట రమణ లు కలిసి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ నిర్వాసితులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని,2013 భూ సేకరణ చట్టం ప్రకారం 18 సంవత్సరాలు నిండిన వారికి 25 లక్షల రూపాయలు ప్యాకేజీ ఇవ్వాలని, సాగు భూములకు నష్టపరహారం వెంటనే చెల్లించాలని,ఢి ఫారం,సాగు భూములలో గల తోటలకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు,2013 భూ సేకరణ చట్టం ప్రకారం మరియు, భారత దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నిర్వాసితుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఎటువంటి పనులు చేపట్టకూడదు అయినా ఇక్కడ అధికారులు మొత్తం 2013 చట్టాన్ని, కోర్టు తీర్పు లను ధిక్కరించి పనులు చేస్తూ నిర్వాసితులకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు, నిర్వాసితులు సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని, సమస్యలు పరిష్కారం చేసే వరకు పనులు నిలుపుదల చేయాలని కోరారు, బల్క్ డ్రగ్స్ పరిశ్రమలు ఏర్పాటు చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.సత్యనారాయణ, నర్సీపట్నం ఆర్ డి ఓ వెంకట రమణ, తహశీల్దార్ నరసింహమూర్తి, ఏపిఐఐసి అసిస్టెంట్ జోనల్ మేనేజర్ శ్రీనివాస్, నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఈ-క్రాప్, భూసర్వేపై దృష్టి సారించాలి

## -జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ఆమదాలవలస, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్

రబీ పంటలపై ఈ-క్రాప్, భూసర్వేపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. ఆమదాలవలస మండలంలో గురువారం ఆయన విస్తృతంగా పర్యటించారు.టి.జొన్నవలస రైతు సేవా కేంద్రం పరిధిలోగల సంత కొత్తవలస రెవెన్యూ గ్రామ రైతులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రబీ పంటల స్థితిగతులు, ఈ-క్రాప్ బుకింగ్ ప్రక్రియ, భూసర్వే పురోగతిపై క్షేత్రస్థాయిలో సమీక్షించారు. రైతులతో నేరుగా మాట్లాడి పంటల సాగు, దిగుబడి, ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. రైతుల వివరాల నమోదు, పంటల నమోదు ప్రక్రియను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. అనంతరం రామచంద్రాపురం పంచాయతీ ఆనందపురం గ్రామంలో భూసర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. భూముల రీసర్వే, హద్దుల గుర్తింపు, రికార్డుల నవీకరణపై అధికారులతో చర్చించారు. భూ సమస్యలు ఉంటే నేరుగా రెవెన్యూ అధికారులకు తెలియజేయాలని రైతులకు సూచించారు. సర్వేలో ఎటువంటి లోపాలు లేకుండా రైతు సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి కె.త్రినాథ స్వామి, సహాయ వ్యవసాయ సంచాలకులు బగ్గ రజనీ, మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహన్ రావు, తహశీల్దార్ రాంబాబు, ఆర్ ఐ పప్పల గోవిందరావు, మండల సర్వేయర్ బొడ్డేపల్లి గోపి, పంచాయితీ కార్యదర్శి సమీరా, వీఆర్వో శ్రీనివాసరావు, వీఏఏ సాయి దీప్తి, ఇతర రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులు ఆన్ లైన్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

## - ఏ డి ఏ మధుసూదన్ రావు,

పాచిపెంట, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:

వ్యవసాయ మరియు అనుబంధ శాఖల రాయితీలను ఇతర పథకాల లబ్ధి కొరకు రైతులందరూ ఆన్లైన్లో తప్పనిసరిగా రైతులు యొక్క వివరాలను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సాలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. మధుసూదన్ రావు సూచించారు. పాచిపెంట మండల వ్యవసాయ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన గ్రామ వ్యవసాయ సహాయకుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతానికి వెబ్ల్యాండ్ లో ఉన్న అందరి రైతులకు విశిష్ట సంఖ్య నమోదును పూర్తి చేయాలని తెలిపారు. ఒకటి లేదా రెండు రోజులలో డి పట్టా మరియు ఆర్వో ఎఫ్ ఆర్ భూములకు కూడా ఆప్షన్ వస్తుంది కాబట్టి గ్రామాల లో రైతులందరికీ విశిష్ట సంఖ్య పొందడం వలన కలుగు ప్రయోజనాలను వివరిస్తూ రైతులు అందరికీ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించారు. పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పంటల భీమా పంట నష్ట పరిహారాలు, పంట రుణాలు, ఎరువులు మరియు విత్తనాలు రాయితీలు పొందుటకు ఈ విశిష్ట సంఖ్య ఉపయోగపడుతుందని కాబట్టి త్వరితగతిన రైతుల రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని తెలిపారు. అలాగే రైతులు వేసిన అన్ని పంటలను ఈ పంట ద్వారా నమోదు చేయాలని ఎరువులు విత్తనాల పంపిణీ విషయమై జాగ్రత్తగా ఉండాలని కార్యాలయాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.



# మీ అందరిని గుర్తు పెట్టుకుంటా..

## కౌన్సిలర్లను ప్రత్యేకంగా అభినందించిన వైయస్ జగన్

పాలకొండ, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:

ప్రస్తుత తరుణంలో సొంత లాభం కోసం రాజకీయాలు కాలుష్యమువుతున్న తరుణంలో గంజాయి తోట తులసి వనంలా.. పాలకొండ వైసీపీ కౌన్సిలర్లు పార్టీ కోసం, ప్రతిష్ట కోసం పని చేసిన విషయాన్ని గుర్తు పెట్టుకుంటానని



వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం పాలకొండ పట్టణంలోని పాలవలస కుటుంబం పరామర్శ తరువాత.. అక్కడే ఉన్న నగర పంచాయతీ పంచాయతీ కౌన్సిర్లతో ప్రత్యేకంగా ముచ్చటించారు. వైసీపీ పట్టణ అధ్యక్షులు, 5వ వార్డు కౌన్సిలరు వెలమల మన్మధరావుతోపాటు కౌన్సిలర్లు కలిసి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మన్మధరావుతోపాటు, కౌన్సిలర్లతో ప్రత్యేకంగా మాట్లాడారు. నగర పంచాయతీ ఎన్నిక నేపథ్యంలో కౌన్సిలర్లు చాటుతున్న ఐక్యతపై అభినందించారు. ప్రతి ఒక్క కౌన్సిలరును పేరు పేరున అభినందించారు.దీని పై పాలకొండ పట్టణ అధ్యక్షులు వెలమల మన్మధ రావు స్పందిస్తూ వైసిపి పార్టీ బలోపేతానికి తమంత ఎక్కతాటి పై ఉండి కృషి చేస్తామన్నారు. వీరి తో పాటు మాజీ ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ వున్నారు.

# ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా బెండీ నర్సింగరావు

టెక్కలి, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్



ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడుగా టెక్కలికి చెందిన సీనియర్ పాత్రికేయులు బెండీ నర్సింగరావు ఎంపికైనట్లు పూర్వ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు మరియు రిటర్నింగ్ అధికారి డి సోమసుందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 9000 ఏపీయూడబ్ల్యూజే సభ్యత్వం గల సంస్థలో 84 మంది రాష్ట్ర కౌన్సిల్ కు ఎంపికయ్యారని, అందులో నేను ఉండడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షుడు ఐవి సుబ్బారావు, ఐజేయు కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు, ఎన్ ఈశ్వరరావుల కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల కోసం పోరాటం చేసే సంఘం ఒక్క ఏపీయూడబ్ల్యూజే మాత్రమేనని, ప్రతి జర్నలిస్టు ఏపీయూడబ్ల్యూజే మద్దతు ఇవ్వాలని, అలాగే జర్నలిస్టు సమస్యల కోసం తన వంతు పోరాటం చేస్తానని నర్సింగ్ రావు తెలిపారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా నర్సింగరావు ఎన్నిక పట్ల టెక్కలి ప్రెస్ క్లబ్ పాత్రికేయులు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

# వర్తక సంఘం ఎన్నికలకు ఎనలేని ప్రాధాన్యత

## తీవ్ర పోటీతో ఎన్నికల నిర్వహణలో జాప్యం

అరకులోయ, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:

అరకులోయ వర్తక సంఘం ఎన్నికలకు మును పెన్నడూ లేని విధంగా ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సంఘానికి ఎనలేని ప్రాధాన్యత సంతరించుకోవడంతో సంఘం అధ్యక్ష, కార్యదర్శుల పదవుల కోసం చాలామంది వర్తకులు పోటీ పడుతున్నారు.నేటికీ సంఘం ఎన్నికల తేదీ ఖరారు చేసి ప్రకటించనప్పటికీ ఎన్నికల బరిలో నిలిచి పోటీ చేసే వారి సంఖ్య మాత్రం రోజు రోజుకు పెరుగుతూనే వస్తోంది. ఎన్నికల్లో పోటీ చేస్తామంటూ అనేకమంది వర్తకులు ప్రతిరోజు ప్రచారం మాధ్యమంలో ప్రకటనలు గుప్పిస్తూ హల్ చల్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో వర్తక సంఘం ఎన్నికలు ఎప్పుడు, ఎక్కడ,ఏ విధంగా నిర్వహించాలో అర్థం కాక పాత కార్యవర్గం సందిగ్ధంలో పడి తలలు పట్టుకొంటోంది. పాత కార్యవర్గం కాల పరిమితి ముగిసి నెలలు గడుస్తుండడంతో కొత్త కార్యవర్గం ఏర్పాటు చేయాలని ప్రధానమైన పలువురు వర్తకులు డిమాండ్ చేశారు.దీంతో కొంతమంది ముఖ్యులు చర్చించుకుని వర్తక సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నారు.అయితే ఇంతకుముందు ఈ వర్తక సంఘం ఎన్నికలు జరిపితే సంఘం కార్యనిర్వాహక సభ్యులే ఎవరినో ఒకరిని ఏకగ్రీవంగా ఎన్నుకునేవారు.ప్రస్తుతం ఇక్కడ అటువంటి పరిస్థితులు లేకపోవడంతో సంఘం ఎన్నికలు అనివార్యమయింది. అరకులోయ నేడు దేశ,విదేశీ పరంగా ప్రముఖ స్థానం సంపాదించుకోవడంతో వర్తక సంఘం ఎన్నికలకు గొప్ప ప్రాధాన్యత ఏర్పడిందని చెప్పక తప్పదు.గతంలో ఎన్నడూ లేనివిధంగా సంఘం ఎన్నికల్లో తీవ్ర పోటీ నెలకొనడం పట్ల ఎవర్ని ఎన్నుకోవాలో,ఎవర్ని ఎన్నుకోకూడదనే సందిగ్ధం సంఘం సభ్యులు నెలకొంది. ఎప్పటికప్పుడు వర్తక సంఘం ఎన్నికలు జరపాలని పాత కార్యవర్గం సభ్యులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నప్పటికీ రాజకీయ కారణాలతో వెనుకడుగు వేస్తూనే వస్తున్నారు.అంతేకాకుండా ఈ ఎన్నికల నిర్వహణపై పలువురు సంఘ సభ్యులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.సంఘం ఎన్నికల్లో రాజకీయ రంగు పులుముకోకుండా సంఘాన్ని పటిష్టంగా నడిపే వారినే మాత్రం ఎన్నుకోవాలని పలువురు వర్తకులు భావిస్తున్నారు.ఈ ఎన్నికల్లో పోటీకి సిద్ధపడుతున్న వర్తకుల్లో కొంతమందికి రాజకీయ నాయకుల అండదండలున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. మరికొందరు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో దిగి తమను గెలిపించాలని వర్తకులకు విజ్ఞప్తి చేస్తున్నారు.కొందరు వ్యక్తిగత కక్షలతో ఎన్నికల్లో పోటీ చేసే వారిని ఓడించాలని తెరవెనుక ప్రయత్నం చేస్తున్నట్టు తెలిసింది.పాత కార్యవర్గంలోని కొంతమంది సభ్యులు పోటీలో ఉన్న కొందర్ని ఓడించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం.ఈ వ్యక్తులు రహస్యంగా ప్రముఖులను భేటీ అవుతూ తమ పంతాన్ని నెగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది. ఏదిఏమైనప్పటికీ అరకులోయ వర్తక సంఘం ఎన్నికలకు రాజకీయ రంగు పులుముకుంటుందని పలువురు బాహటంగా చెప్పుకుంటూ చర్చించుకోవడం కనిపిస్తోంది.



# సర్ పాత్రో జీవిత చరిత్ర ఎంతో ఆదర్శం

## - పుస్తక ఆవిష్కరణ సభలో మాజీ ఎంపీపీ కూన ప్రమీల

ఆమదాలవలస రూరల్, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్

ఆధునిక సమాజంలో సంస్కరణలకు ఆధ్యుడుగా పేరొందిన సర్ రావు బహుదూర్ అన్నెపు పరుశురాం పాత్రో జీవిత చరిత్ర అందరికి ఆదర్శమని మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. కళింగ కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో ఆమదాలవలస మండలం కొత్తరోడ్డులో ఉన్న శాంతి కన్వెన్షన్ లో గురువారం పుస్తకావిష్కరణ ఆహ్వాన కమిటీ అధ్యక్షులు బుడుమూరు శ్రీరామ్మూర్తి అధ్యక్షతన నిర్వహించిన సర్ రావు బహుదూర్ అన్నెపు పరుశురాం పాత్రో పుస్తకావిష్కరణ సభలో ఆమె మాట్లాడారు. పాత్రో జీవిత చరిత్రను నేటి సమాజానికి, భవిష్యత్తు తరాలకు అందించాలని సంకల్పించిన రచయత గూన అప్పారావు ను అభినందించారు. పుస్తకాన్ని ఆవిష్కరించి అందరికి అందుబాటులో తీసుకురావడానికి కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సభాధ్యక్షులు బుడుమూరు శ్రీరామమూర్తి మాట్లాడుతూ స్వతంత్రానికి ముందు 1923లో మద్రాస్ ప్రెసిడెన్సీలో విద్యాశాఖ మంత్రిగా పరశరాం పాత్రో ఉంటూ విశాఖలో ఆంధ్రా యూనివర్శిటీని ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. పుస్తక రచయిత గూన అప్పారావు మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారిగా మద్రాస్ ప్రెసిడెన్సీలో బిల్లు పెట్టి రిజర్వేషన్లు అమలు చేసింది పరశురాం పాత్రోయేనని పేర్కొన్నారు. సెషన్స్ అండ్ జిల్లా జడ్జి అప్పల జగన్నాధ రావు మాట్లాడుతూ పరశురాం పాత్రో బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు విద్యాసంస్థల్లో అమలు చేయించడంలోనూ కృషి చేశారన్నారు. బ్రాహ్మణిజానికి వ్యతిరేకంగా జస్టిస్ పార్టీని ఏర్పాటు చేసి తమిళనాడు సంఘ సంస్కర్త పెరియార్ రామస్వామి వంటి అనేకమందితో కలిసి మనువాదానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చి ముత్తులక్ష్మీరెడ్డిని పోటీ చేయించి మొదటి మహిళా ప్రజాప్రతినిధిగా పరశురాం పాత్రో గెలిపించారని తెలిపారు. మాజీ వైస్ ఛాన్సర్ హనుమంతు లజపతిరాయ్ మాట్లాడుతూ నిమ్నవర్గాలుగా ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీ కులాలను క్రిమినల్ ట్రైబల్ యాక్ట్ నుంచి విముక్తి కలిగించి క్రిమినల్ ట్రైబల్ యాక్ట్ రద్దు చేయించారని గుర్తు చేశారు. మాజీ ఐఏఎస్ అధికారి సూర బాలకృష్ణరావు మాట్లాడుతూ క్రిమినల్ ట్రైబల్ గుర్తించబడిన 246 తెగలే నేడు బీసీ, ఎస్టీ, ఎస్సీగా స్వతంత్ర అనంతరం రిజర్వేషన్లు పొందుతున్నారని వివరించారు. గూన అప్పారావు చారిత్రాత్మకమైన అంశాలు వెలుగు తీయడంలోనూ అధ్యయనం చేయడంలోనూ భావితరాలకు అందించడంలోనూ మంచి కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ బి.వి.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ పరశురాం పాత్ర దక్షిణ భారతదేశ రాజకీయాల్లో ఉద్దండుడని, ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తి అని అన్నారు. ఆయన కాలంలో చేసిన సంస్కరణలు ఎప్పటికీ ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి అనడంలో అతిశయోక్తి లేదన్నారు. అందుకు పరశురాం పాత్రో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. అంతటి గొప్ప వ్యక్తి జీవిత చరిత్ర పుస్తక రూపంలోకి తీసుకువచ్చిన గూన అప్పారావుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ముందుగా పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రచురణలను అందరికీ అందించారు. అనంతరం విశిష్ట, ముఖ్య అతిధిలను, పుస్తక రచయత గూన అప్పారావు, పుస్తవిష్కరణ ఆహ్వాన కమిటీ అధ్యక్షులు బుడుమూరు శ్రీరామమూర్తితో పాటు సభ్యులను దుస్సాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ గుంట లీలా వరప్రసాద్ దుప్పల రవికుమార్, డాక్టర్ పి.సూర్యం, గురుగుబెల్లి నాగరాజు, కొంక్యాన వేణు గోపాలరావు, బుడుమూరు శ్రీరాంమూర్తి, బాడాన దేవభూషణ్,అన్నెపు సూర్యనారాయణ, బుడుమూరు సూర్యారావు, బొడ్డేపల్లి రమేష్, సీపాన రామారావు, బగాది నారాయణ రావు ,బి.శ్రీరామమూర్తి, బొడ్డేపల్లి మోహనరావు, మెట్ట అన్నజీ భట్లు, అన్నెపు శశిధర్ తదితరులు పాల్గొన్నారు.



# శిష్టకరణం ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడిగా సదాశివుని రవికుమార్

విశాఖపట్నం, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:



ఉత్తరాంధ్రలోని బలమైన సామాజిక వర్గంగా ఉన్న శిష్టకరణం సామాజిక వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడానికి శిష్టకరణం ఫౌండేషన్ ఏర్పడిందని, అటువంటి ఫౌండేషన్ శిష్టకరణం కుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న సదా శివుని రవికుమార్ సేవలను గుర్తించి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షునిగా ఆయనను ఎన్నుకున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మానాపురం సురేష్ కుమార్ ప్రకటించారు. సదాశివుని రవికుమార్ కు జిల్లా బాధ్యతలను అప్పగిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఇదే సందర్భంగా ఉపాధ్యక్షులుగా బెహరా రాజేష్ కుమార్ , ప్రధాన కార్యదర్శిగా నౌపాడ నర్సింగరావు , కోశాధికారిగా డబ్బిరు మానస్ వినోద్ ను ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారని ఫౌండేషన్ ప్రతినిధులు తెలియజేశారు.తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని శిష్టకరణం సామాజిక వర్గాన్ని రాజకీయంగా ప్రాబల్యం గల కులంగా చేయడానికి కృషి చేస్తానని జిల్లా అధ్యక్షులుగా నియమితులైన సదాశివుని రవికుమార్ అన్నారు.

# మద్యం తాగి వాహనాల నడపరాదు

## ఎస్ఐ రఘునాధరావు



టెక్కలి, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:

మద్యం తాగి వాహనాలు నడపరాదని ఎస్సై రఘునాథరావు అన్నారు. ఈ సందర్భంగా సిఐ అంబటి విజయ్ కుమార్ ఆదేశాల మేరకు మండలంలో స్థానిక జగతిమెట్ట కూడలి వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్,వాహనాలు తనిఖీ నిర్వహించారు. వాహనదారులు లైసెన్సు, సి బుక్ తదితర పత్రాలు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్తప్పనిసరిగా ధరించాలని, వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. భద్రతవిషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు సలహాలు వాహనదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పనులపై సమీక్ష సమావేశం

బాడంగి, ఫిబ్రవరి 20, (మేజర్ న్యూస్)

ఉపాధి హామీ పథకం లో నిర్వహిస్తున్నా పనులపై వారంతపు సమీక్ష సమావేశమును గురువారం ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కచ్చితంగా ఏవరేజ్ వేజ్ 270 నుండి 280 రూపాయలు ఉండేటట్లు చూడాలని , క్షేత్ర సహాయకులు కు,సాంకేతిక సహాయకులు కు ఆదేశించారు, ఫారం పాండ్స్ కచ్చితంగా పంచాయతీ కి కనీసం 4 ఐనా గుర్తించి పనిని ప్రారంభించాలి అని సూచించారు వ్యక్తిగత పని దినాలను ను కచ్చితంగా పెంచాలి,ఇంకా పెండింగ్ లో ఉన్న క్యాటిల్ షేడ్స్ పూర్తి చేయాలని,పనికి వేజ్ సీకర్ లందరూ ఉదయం 6 గంటలకే పని ప్రదేశంలోకి వచ్చే టట్లు చూడాలని ఆదేశించారు అలాగే పని ప్రదేశంలో పల్చని మజ్జిగ,లేదా మంచినీరు ఉండేటట్లు చూడాలి ,పని ప్రదేశాల్లో ఎండ తీవ్రత దృశ్య టెంట్స్ వేయాలని ఆయన అన్నారు వ్యక్తిగత ఇంకుడు గుంతలు ఈ నెల ఆఖరికి పూర్తి చేయాలని ఆదేశించారు అలాగే మస్టర్ ఎక్కడ దిద్దుబాటు ఉండకూడదని,పని ప్రదేశాల్లో మస్టర్ రోల్ కచ్చితంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఏపీవో విజయలక్ష్మి సాంకేతిక సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

